

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు




**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి**

మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున పరిహారం

6



దైవ దర్శనానికి వచ్చి..

# కానరాని లోకాలకు!

- ప్రైవేటు ఆలయంలో తొక్కిసలాట
- 9 మంది మృతి, పలువురికి గాయాలు
- శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో తీవ్ర విషాదం
- ప్రైవేటు వ్యక్తుల నియంత్రణలో ఆలయం
- ఏకాదశి రోజున అంచనాలకు మించి భారీగా భక్తులు రాక
- రద్దీ కారణంగా రెయిలింగ్ ఊడి తొక్కిసలాట
- పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వని నిర్వాహకులు

6

## కాశీబుగ్గ ఘటన కలచివేసింది

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటన తనను కలచివేసింద న్నారు. భక్తులు మృతి చెందడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులను సీఎం కోరారు. ఏకాదశి సందర్భంగా భారీగా భక్తులు పోటెత్తడంతో కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఘటనలో తొమ్మిదిమంది మృతి చెందినట్టు అధికారికంగా ప్రకటించారు.



*కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట జరిగి పలువురు భక్తులు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఏకాదశి రోజు తీవ్ర విషాదం నెలకొంది. మృతి చెందిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. తొక్కిసలాటలో గాయపడిన వారికి ప్రభుత్వం మెరుగైన వైద్య చికిత్స అందిస్తోంది. సమాచారం అందిన వెంటనే అధికారులు, జిల్లాకు చెందిన మంత్రి అచ్చెన్నాయుడుతో, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీషతో మాట్లాడాను. బాధితులకు తక్షణ సహాయం అందజేయాలని ఆదేశించాను.*

*- మంత్రి నారా లోకేష్*


7

సుస్థిర ప్రభుత్వంతోనే

# సుపరిపాలన, అభివృద్ధి

- కూటమి ప్రభుత్వానికి ప్రజా సంక్షేమమే పరమావధి
- ఇప్పటివరకు పింఛన్లకు రూ.50,764 కోట్లు వెచ్చించాం
- ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తి అభివృద్ధి
- సత్యసాయి శతజయంత్యుత్సవాలకు ప్రభుత్వం ఏర్పాట్లు
- పెద్దన్నవారిపల్లె ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- కాశీబుగ్గ తొక్కిసలాట దుర్ఘటనపై ముఖ్యమంత్రి విచారం
- సభలో 2 నిముషాల మౌనం పాటించి మృతులకు సంతాపం

2



# టీమ్ స్పిరిట్ అంటే మనదే!



4

- ఏ విపత్తునైనా ఇదే స్ఫూర్తితో ఎదుర్కొందాం
- మొంథా తుఫాన్ ఫైటర్లు అందరికీ ధన్యవాదాలు
- ఉత్తమ సేవకుల్ని అభినందించిన సీఎం చంద్రబాబు
- 137మందికి మెమొంటోలు, ధృవపత్రాల అందజేత
- జిల్లాస్థాయిలోనూ అభినందన కార్యక్రమాలు

కాశీబుగ్గ మృతుల కుటుంబాలకు..

## రూ.15 లక్షల చొప్పున ఆర్థిక సాయం

- తీవ్రంగా గాయపడిన వారికి రూ.3 లక్షలు
- అనూహ్యంగా భారీగా భక్తులు రావటంతోనే తొక్కిసలాట
- ఘటన జరిగిన వెంటనే అందరినీ అప్రమత్తం చేశాం
- ఇకపై ప్రైవేటు వ్యక్తులు నిర్మించిన దేవాలయాలపై నిరంతర పర్యవేక్షణ
- పలాసలో విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్
- కాశీబుగ్గ ఆలయంలో ఘటనా స్థలం పరిశీలన
- పలాస సీహెచ్‌సీలో క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి లోకేష్

5



**పోలవరం నిర్వాసితులకు..**

**రూ.1000 కోట్లు పంపిణీ**

వేలేరుపాడులో పండుగ వాతావరణంలో అందించిన మంత్రి నిమ్మల



- వివరాలు 9 లో..

ఆర్సెలర్ మిట్టల్, నిప్పాన్ స్టీల్స్..

## పర్యావరణ అనుమతికి గ్రీన్ సిగ్నల్!

- ఫలించిన మంత్రి లోకేష్ కృషి
- 8.2 మిలియన్ టన్నుల ప్రాజెక్టు పనుల ప్రారంభానికి సర్వం సిద్ధం
- రికార్డు సమయంలో 14 నెలల్లోనే భూమి, ప్రధాన అనుమతులన్నీ పూర్తి
- ఈ నెల 14-15 తేదీల్లో సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ సందర్భంగా భూమిపూజ

- వివరాలు 8 లో..



## సుస్థిర ప్రభుత్వంతోనే

# సుపరిపాలన, అభివృద్ధి

- కూటమి ప్రభుత్వానికి ప్రజా సంక్షేమమే పరమావధి
- ఇప్పటివరకు పింఛన్లకు రూ.50,764 కోట్లు వెచ్చించాం
- ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తి అభివృద్ధి
- సత్యసాయి శతజయంత్యుత్సవాలకు ప్రభుత్వం ఏర్పాట్లు
- పెద్దన్నవారిపల్లె ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- కాశిబుగ్గ తొక్కిసలాట దుర్ఘటనపై ముఖ్యమంత్రి విచారం
- సభలో 2 నిముషాల మౌనం పాటించి మృతులకు సంతాపం



కదిరి (చైతన్య రథం): ప్రజా సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని సుస్థిర ప్రభుత్వంతోనే సుపరిపాలన, అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. గత పాలకుల్లా ఇంట్లో కూర్చుని బటన్ నొక్కే అవకాశమున్నా.. ప్రజా నాయకుడిగా ప్రజల్లో ఉండేందుకే ప్రతీ నెలా స్వయంగా వచ్చి పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రజల మధ్య ఉండే మనిషిగా పరదాలు కట్టుకుని పర్యటనలు చేయడం తమకు రాదని స్పష్టం చేశారు. సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని పెద్దన్నవారిపల్లిలో ముఖ్యమంత్రి పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రజావేదిక సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 94శాతం స్ట్రైక్ రేట్‌తో ప్రజలు గెలిపించిన కూటమి ప్రభుత్వం.. వారి సంక్షేమానికే పెద్దపీట వేస్తూ సుపరిపాలన అందిస్తోందన్నారు. గత పాలకులు పింఛన్లు ఇవ్వడానికే 2.65 లక్షలమంది వాలంటీర్లను పెట్టుకున్నారని, వారికంటే మెరుగ్గా ఇప్పుడు మూడు గంటల్లోనే పెన్షన్ అందజేస్తున్నామన్నారు. గతంలో హెలికాప్టర్‌లో వెళ్తూ కింద చెట్లు నరికేసిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడా పరిస్థితి లేదని అన్నారు. అప్పటి పాలనకు, ఇప్పటికీ ప్రజలు తేడా గమనించాలన్నారు. అభివృద్ధి అజెండాతో పనిచేస్తున్న బీజేపీ ప్రభుత్వం గత 25 ఏళ్లుగా గుజరాత్‌లో అధికారంలో ఉందని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గత పాలకులు ధ్వంసం చేశారన్నారు. ఇప్పుడు మళ్లీ చేసిన వాటినే మొదలు పెట్టాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. అభివృద్ధి చేసిన పనులు ధ్వంసమైతే.. మళ్లీ వాటినే పునరుద్ధరించటం కష్టతరం అవుతుందని.. ప్రజలంతా ఆలోచించి ప్రభుత్వానికి సహకరిస్తేనే శాశ్వతంగా మంచి జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.



### పింఛన్లపై చేసిన వ్యయం దేశంలోనే అతిపెద్ద డీబీటీ

"మనదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛను ఇవ్వడం లేదు. పింఛన్ల పంపిణీ బాధ్యతగా చేపట్టాం. వయోవృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, చేనేతలు, గీత కార్మికులు... ఇలా 28 వర్గాలకు పింఛన్ అందిస్తూ న్యాయం చేస్తున్నాం. ఇందుకోసం ఏడాదికి రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు పింఛన్లపై రూ.50,764 కోట్లు ఖర్చు చేశాం. ఇది దేశంలోనే ఒక రికార్డు. ఇందులో ఒక్క మహిళలకే 59 శాతం.. అంటే రూ.29,951 కోట్లు పింఛన్లు అందిస్తున్నాం. రాష్ట్రంలో 4.93 కోట్లమంది జనాభా ఉంటే... అందులో 13 శాతం మందికి పెన్షన్లు ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. గత ప్రభుత్వంలో వృద్ధాప్య పింఛనుదారు చనిపోతే అతని భార్యకు వితంతు పింఛను ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక వెంటనే మంజూరు చేస్తోంది. ఈ నెలలోనే కొత్తగా 8,151 మందికి వితంతు పింఛన్లు ఇస్తున్నాం. 2 నెలలుగా పింఛను తీసుకోని 1,55,398 మందికి రూ.127 కోట్లు, 3 నెలలుగా పెన్షన్ తీసుకోని 13,026 మందికి రూ.16 కోట్లు విడుదల చేశాం" అని సీఎం చంద్రబాబు వివరించారు.

### టెక్నాలజీతో తుఫాను నష్టాన్ని గణనీయంగా తగ్గించాం

"టెక్నాలజీ సాయంతో తుఫాను నష్టాన్ని గణనీయంగా తగ్గించాం. ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయగలిగాం. మొంథా తుపాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా రూ.5,244 కోట్ల ఆస్తి నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేశాం. ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో సేవలు అందించారు. ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసింది. చీఫ్ సెక్రటరీ నుంచి క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది వరకూ తుఫానుపై ప్రజలను అప్రమత్తం చేశాం. విపత్తుపై ముందుగానే ప్రజలను హెచ్చరించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. నేను, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి లోకేష్‌లు ఆర్టీజీఎస్ ద్వారా క్షేత్రస్థాయికి ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇచ్చి అప్రమత్తం చేశాం. తుపాను వల్ల జరిగిన నష్టం తాలూకు ప్రాథమిక అంచనాలను కేంద్రానికి నివేదిక రూపంగా పంపించాం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### కాశీబుగ్గ దుర్ఘటన అత్యంత బాధాకరం

"శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచి వేసింది. తొక్కిసలాట ఘటనలో 9మంది మరణించడం బాధను కలిగించింది. మొంథా తుపానువల్ల ప్రాణనష్టం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నాం. కానీ కొందరు ప్రైవేటు వ్యక్తుల నిర్లక్ష్యంవల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఆలయ నిర్వాహకుడు ముందుగానే సమాచారమిచ్చివుంటే పోలీసులు పటిష్ట చర్యలు తీసుకునేవారు. తొక్కిసలాటకు కారణమైన వారిని కస్టడీలోకి తీసుకొని విచారిస్తాం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం" అని సీఎం అన్నారు. ప్రజావేదిక సభ ఆరంభం అవుతూనే ఈ ఘటనపై రెండు నిముషాలు మౌనం పాటించాలని ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహా బహిరంగ సభకు హాజరైన ప్రజలంతా మృతులకు సంతాపంగా లేచి నిల్చుని మౌనం పాటించారు.

### ఫేక్ పార్టీపట్ల ప్రజలు అప్రమత్తం

"అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం ముందుకు వెళు_ంటే ఫేక్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోంది. వారి జీవితమే ఫేక్. మనం పులివెందులకు కూడా నీరిస్తే.. వారు గొడ్డలి వేటుతో రక్తపాతం సృష్టించారు.

- (మిగతా వివరాలు 3లో)

చైతన్యరథం

# సుస్థిర ప్రభుత్వంతోనే సుపరిపాలన, అభివృద్ధి





(2వ పేజీ తరువాయి)

నాడు సొంత బాబాయిని గొడ్డలితో చంపి సీఎంగా ఉన్న నాపై నేరం నెట్టేశారు. వివేకా కుమార్తె ఫిర్యాదు చేసిన తర్వాత అప్పుడు గొడ్డలి పోటని ప్లేటు ఫిరాయించారు. అలాంటి వాళ్లకు రాజకీయాలు చేసేందుకు అర్హత ఉందా.? అసలు వారికి రాజకీయ పార్టీగా ఉండే అర్హత ఉందా.? రాయలసీమ ఫ్యాక్షన్‌ను, హైదరాబాద్‌లో మత విద్వేషాలు, నక్సల్స్ సమస్యనూ అణచి వేశాను. అందుకే అలిపిరిలో నాపై క్లైమోర్ మైన్స్ పేల్చారు. ప్రజల ప్రయోజనాలకు నష్టం జరుగుతుందని అనుకుంటే ఎంతటి వారినైనా ఢీకొంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. కర్నూలులో బస్సు ప్రమాదం జరిగినా నీచంగా శవ రాజకీయం చేశారు. బైక్‌పై వెళ్లిన వ్యక్తి బెల్ట్ షాపులో కల్తీ మద్యం తాగడం వల్లనే ప్రమాదం జరిగిందని సాక్షి పేపర్, చానల్లో ప్రచారం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి ఒడిశాలో బస్సు రిజిస్ట్రేషన్ చేసి హైదరాబాద్ నుంచి బెంగుళూరు మధ్య నడుపుతున్నారు. ఏపీలో ప్రమాదం జరిగితే దానిపై కూడా ఫేక్ ప్రచారం చేస్తున్నారు. వాహనాల రిజిస్ట్రేషన్ల అంశంపై కేంద్రానికి త్వరలో ఓ లేఖ రాస్తాను. ఇలాంటి ఫేక్ వ్యక్తులు దుష్ప్రచారం చేస్తుంటే ప్రతీ రోజూ చెప్పుకోవాలా? అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. మరో ఘటనలో రెండు కులాల మధ్య వివాదంగా మార్చి విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. వివేకా హత్య ఘటనలో ఏమరుపాటుకు గురయ్యాం. కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామాలు ఆడారు. అమాయకులను మోసం చేస్తూ కులం, మతం, ప్రాంతం పేరుతో చిల్లర రాజకీయాలు చేస్తున్నారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆలస్యమైనా న్యాయమే గెలుస్తుంది

"పదేళ్ల క్రితం జరిగిన చిత్తూరు మాజీ మేయర్ దంపతుల మర్డర్ కేసులో ఐదుగురికి ఉరిశిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. న్యాయం జరగడానికి ఆలస్యమైనా.. తప్పు చేసిన వారికి శిక్ష పడుతుంది అన్న దానికి ఈ తీర్పు అతిపెద్ద ఉదాహరణ. రాష్ట్రంలో ఏ వ్యక్తి తప్పు చేసినా ప్రభుత్వ నిఘానుంచి తప్పించు కోలేరు. ఆడబిడ్డలపై అత్యాచారాలకు పాల్పడితే వారికి అదే చివరి రోజు అవుతుంది. అడుగడుగునా సీసీ కెమెరాలు, ఆధారాలున్నాయి. ఇకపై ఏమాత్రం ఉపేక్షించేది లేదు. అన్నిటినీ బయట పెడతాం. అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నాం. ఎన్డీఏ ప్రభుత్వంపై నమ్మకంతోనే గూగుల్ సంస్థ విశాఖలో రూ.1.33 లక్షల కోట్లతో డేటా సెంటర్ పెడుతోంది. విశాఖలో జరగబోయే సదస్సుతో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తాయి. గతంలో టీడీపీ ప్రభుత్వంపై విశ్వాసంతోనే కియా పరిశ్రమ కూడా అనంతపురం జిల్లాకు వచ్చింది. రాయలసీమను ఎవరూ బాగు చేయలేరని అందరూ ఆశలు వదిలిపెట్టారు. కానీ సీమను రతనాల సీమగా మార్చి చూపించాం. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ప్రవేశపెట్టాం. ఆనాడు అనంతపురం జిల్లాలో ఒక్క పచ్చని చెట్టు కనపడేది కాదు. ఇప్పుడు ప్రతి చెరువు కళకళలాడుతోంది. పులివెందులకు కూడా నీరు ఇవ్వలేకపోయిన వ్యక్తులు రాజకీయ లబ్ధికోసం విమర్శలు చేస్తున్నారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తి

"పుట్టపర్తిని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. గతంలో సత్యసాయి బాబా అనంతపురం జిల్లాకు నీటి సరఫరా విషయంలో నా దగ్గర మాట తీసుకున్నారు. పుట్టపర్తి చుట్టుపక్కల గ్రామాల్లో నీటి సమస్య తీర్చేందుకు ప్రాజెక్టులు నేను కట్టిస్తాను... వాటి నిర్వహణ బాధ్యత తీసుకోవాలని సత్యసాయి బాబా నన్ను కోరారు. ఎల్ అండ్ టీ ద్వారా ఆ పనులు చేయించాను. కానీ గత పాలకులు వాటిని నిలిపివేశారు. సత్యసాయి శత జయంతి ఉత్సవాలను 13నుంచి 23 వరకూ నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, సవిత, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్‌లతో కమిటీ వేశాం. సత్యసాయి ట్రస్టుతో కలిసి మంత్రుల కమిటీ శతజయంతి ఉత్సవాలను పర్యవేక్షిస్తుంది. అలాగే అభివృద్ధి పనులతో కదిరి నియోజకవర్గ స్వరూపాన్నే మారుస్తున్నాం. కదిరి శ్రీ లక్ష్మీ నర్సింహ క్షేత్రంలో మాఢ వీధుల అభివృద్ధితోపాటు దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి దివ్యక్షేత్రంగా మార్చుతాం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అనంతరం ప్రజావేదిక సభలో పీ-4 కార్యక్రమానికి సంబంధించి బంగారు కుటుంబాలను, మార్గదర్శులను సీఎం అభినందించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ఎంపీ బీకే పార్థసారథి, మాజీ మంత్రి పరిటాల సునీత ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## టీడీపీ కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీశైలం ఆలయ బోర్డు మెంబర్ ఏవీ రమణ, టీడీపీ ఎన్ఆర్ఐ వింగ్ చప్పిడి రాజశేఖర్, నేతలు పర్చూరి కృష్ణ, వల్లూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని ప్రాణత్యాగం చేసిన గొప్ప మహనీయులు పొట్టి శ్రీరాములు అని స్మరించారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆకాంక్షించారు. భారతదేశంలో భాషా ప్రాతిపదికన ఏర్పడిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు.

## 9మంది ప్రాయాలు కోల్పోయారు

### ప్రభుత్వం అధికారిక ప్రకటన



అమరావతి (చైతన్య రథం): కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసింది. ఇవాళ ఆలయానికి 15 వేలమంది భక్తులు వచ్చారని అధికారులు వెల్లడించారు. రెయిలింగ్ ఊడి పడటంతో తొక్కిసలాట చోటు చేసుకుందని, ఘటనాస్థలంలో ఏడుగురు, పలాస ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు ప్రాణాలు కోల్పోయి నట్టు ప్రకటనలో పేర్కొన్నారు. ఘటనలో 13 మందికి గాయాలు కాగా.. క్షతగాత్రు లకు పలాస ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్టు వెల్లడించారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు ప్రభుత్వం తెలిపింది. కాశీబుగ్గలో తీవ్ర విషాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఏకాదశి సందర్భంగా స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది.

చైతన్యరథం

# టీమ్ స్పిరిట్ అంటే మనదే!



- ఏ విపత్తునైనా ఇదే స్ఫూర్తితో ఎదుర్కొందాం
- మొంథా తుఫాన్ ఫైటర్లు అందరికీ ధన్యవాదాలు
- ఉత్తమ సేవకుల్ని అభినందించిన సీఎం చంద్రబాబు
- 137మందికి మెమొంటోలు, ధృవపత్రాల అందజేత
- జిల్లాస్థాయిలోనూ అభినందన కార్యక్రమాలు

అమరావతి (చైతన్య రథం): మొంథా తుఫాన్‌ను టీమ్ స్పిరిట్‌తో సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని, ఇకపైనా ఇదే స్ఫూర్తి కొనసాగించాలని సైక్లోన్ మొంథా ఫైటర్ల అభినందన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో మొంథా తుఫాను సమయంలో విశేష సేవలందించిన 137మందికి మెమొంటోలు, సర్టిఫికెట్లను సీఎం అందించారు. ప్రతీ సంక్షోభం మనకు ఒక అవకాశం... ఈసారి తుఫాన్ నష్టాన్ని తగ్గించగలిగిన రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమన్వ యంతో అద్భుతంగా పనిచేశారని కితాబిచ్చారు. ఈ సైక్లోన్ అనుభవాన్ని ముమ్ముందు విపత్తుల కార్యాచరణ కోసం మాన్యువల్‌గా రూపొందిద్దామని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందరినీ సమన్వయ పరుచుకుంటూ ముందుకెళ్తుందనే దానికి ఫలితంగానే మొంథా తుఫాన్ నష్టాన్ని తగ్గించగలిగామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## సాంకేతిక సాయంతో అధిగమించాం

"రాష్ట్రానికి రెండు సమస్యలున్నాయి... ఒకటి రాయలసీమకు కరువు, రెండోది కోస్తాంధ్రకు తుఫాన్లు. సమర్ధ నీటి నిర్వహణతో, ప్రాజెక్టుల నిర్మాణంతో ఈరోజు రాయలసీమలో కరవనేది లేకుండా చేశాం. గతంలో హరికేన్ వచ్చింది... ఉభయ గోదావరి జిల్లాల్లో అప్పుడు వారంనుంచి 10 రోజుల్లో సాధారణ పరిస్థితులు తీసుకురాగలిగాం. ఈసారి మొంథా తుఫాన్ ఎదుర్కొనేందుకు ప్రతిభ కనబరిచే అధికారులతో ఒక టీమ్‌ను సిద్ధం చేశాం. వారంతా అద్భుతంగా పనిచేశారు. వారికి టెక్నాలజీ సపోర్ట్ ఇచ్చాం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మోడల్స్ ద్వారా తుఫానును సమర్ధవంతంగా ఎదుర్కొన్నాం. మోనిటరింగ్, అలెర్ట్ మెకానిజం, రెస్క్యూ మెకానిజం, రిహాబిలిటేషన్, నార్మల్సీ.., ఇలా ఫైవ్ పాయింట్ ఫార్ములా అనుసరించి నష్టాన్ని తగ్గించాం. అవేర్ 2.0 వ్యవస్థతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి రియల్ టైమ్‌లోనే హెచ్చరికలు పంపించాం. వర్ష ప్రభావం, గాలులు తీవ్రత ఇలా అన్నింటినీ టెక్నాలజీతో పర్యవేక్షించి ముందస్తు జాగ్రత్తలు, హెచ్చరికలు చేశాం. అతి పెద్ద తుఫానునుంచి వీలైనంత వరకు ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూశాం" అని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు.

## ముందు జాగ్రత్తతో తప్పిన వరద నష్టం

"డ్రోన్ల ద్వారా తుఫానులో చిక్కుకున్నవారి ప్రాణాలు కాపాడాం. పర్చూరు వాగులో కొట్టుకుపోతున్న షేక్ మున్నా అనే వ్యక్తిని, ఓ ప్రార్ధనామందిరంలో చిక్కుకున్న 15మందిని కాపాడగలిగాం. అంతా కలిసి చేసిన సమష్టి కృషితో ఇది సాధ్యమైంది. 602 డ్రోన్లను ముందుగానే సిద్ధం చేసుకున్నాం. ఓ ఎస్ఓపీని తయారు చేసుకుని శాటిలైట్లు, డ్రోన్లు, సీసీటీవీ కెమెరాల ద్వారా ఫ్లడ్ మేనేజ్మెంట్ చేసి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి అలెర్టులు పంపించాం. ముందస్తు జాగ్రత్తగా కాలువల పూడికలు, అడ్డంకులు తొలగించాం. అందుకే భారీ వర్షాలు కురిసినా నీరు కిందికి సులువుగా ప్రవహించింది. తద్వారా వరద ముప్పు తగ్గింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు క్షేత్రస్థాయిలో అందరినీ అప్రమత్తం చేసి రక్షణగా నిలిచారు. సీఎస్ స్థాయినుంచి గ్రామస్థాయి వరకూ అంతా కలిసి ప్రజలను కాపాడటంలో సఫలీకృతమయ్యారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు అంతా బాగా పనిచేశారు. అంతా కలిసి పనిచేస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో చేసి చూపించాం. బాగా పనిచేసిన వారిని గుర్తించి అందరికీ స్ఫూర్తిని చాటాలనే ఈ కార్యక్రమం నిర్వహించాం. ప్రజలు కూడా ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. వారి సహకారం కూడా ప్రభుత్వానికి అవసరం అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

## త్వరలో గ్రామస్థాయి వరకు హెచ్చరికల వ్యవస్థ

అలాగే, గతంలో ఏ అంశం చెప్పాలన్నా గ్రామాల్లో టాంటాం వేయాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్టీజీఎస్ ద్వారా గ్రామాల్లో ఏర్పాటు చేసిన మైకుల ద్వారా హెచ్చరికలు పంపామని ముఖ్యమంత్రి చెప్పారు. త్వరలో రాజధాని నుంచే గ్రామస్థాయి వరకు హెచ్చరికల వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, మంత్రులు అనిత, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, డోలా బాలవీరాంజనేయ స్వామి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డితోపాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.






## కాశీబుగ్గ మృతుల కుటుంబాలకు..

# రూ.15 లక్షల చొప్పున ఆర్థిక సాయం

- తీవ్రంగా గాయపడిన వారికి రూ.3 లక్షలు
- అనూహ్యంగా భారీగా భక్తులు రావటంతోనే తొక్కిసలాట
- ఘటన జరిగిన వెంటనే అందరినీ అప్రమత్తం చేశాం
- ఇకపై ప్రైవేటు వ్యక్తులు నిర్మించిన దేవాలయాలపై నిరంతర పర్యవేక్షణ
- పలాసలో విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్
- కాశీబుగ్గ ఆలయంలో తోపులాట జరిగిన ప్రాంతం పరిశీలన
- పలాస సీహెచ్‌సీలో క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పిన  మంత్రి లోకేష్



పలాస (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి దేవాలయానికి అనుకోకుండా పెద్దఎత్తున భక్తులు తరలిరావడం వల్ల తోపులాట జరిగిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శనివారం ఉదయం జరిగిన దుర్ఘటన గురించి తెలిసిన వెంటనే మంత్రి లోకేష్ హైదరాబాద్ నుండి హుటాహుటిన బయలుదేరి కాశీబుగ్గ చేరుకున్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితతో కలిసి ఆలయంలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఘటన జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలాసలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. క్షతగాత్రులకు అందుతున్న వైద్యాన్ని, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలాస సీహెచ్‌సీ వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద చాలా బాధాకరమైన ఘటన జరిగిందన్నారు. ఏకాదశి సందర్భంగా భక్తులు పెద్దఎత్తున ఆలయానికి వెళ్లారు. అక్కడ ఆలయ ప్రవేశమార్గం వద్ద తోపులాట జరిగి 9 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 16 మంది గాయపడ్డారు. ముగ్గురిని ప్రత్యేక వైద్య చికిత్సల కోసం శ్రీకాకుళం జేమ్స్ ఆసుపత్రికి ప్రభుత్వం తరలించారు. 94 ఏళ్ల భక్తుడు పాండా ప్రజల కోసం సొంత ఖర్చుతో వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించారు. శనివారం ఇక్కడకు వచ్చిన చాలా మంది భక్తులు మొదటిసారి వచ్చినవారే. కేవలం 10శాతం మందే రెండు, మూడోసారి వచ్చారని మంత్రి లోకేష్ తెలిపారు.

### ఊహించని విధంగా భారీగా భక్తులు

గత నాలుగైదేళ్లుగా నిర్మాణం జరుపుకున్న ఈ దేవాలయంలో నాలుగు నెలల క్రితం విగ్రహ ప్రతిష్ఠ చేశారు. ఇక్కడ స్థానికంగా ఉన్న అధికారులు, పోలీసులకు ఇంతమంది భక్తులు తరలివస్తారనే అంచనా లేదు. గతంలో తాము వచ్చినప్పుడు ఎలాంటి రద్దీ లేకుండా దర్శనం చేసుకుని వెళ్లేవాళ్లమని రెండోసారి వచ్చిన భక్తులు తెలిపారు. ఈ సారి ఎప్పుడూ లేని విధంగా పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారని చెప్పారు. అక్కడ పై అంతస్తుకు వెళ్లేటప్పుడు రెండు మార్గాలు ఉంటాయి. ఒకటి వెళ్లేందుకు, మరొకటి వచ్చేందుకు. దేవాలయంలో ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు దర్శనం ఏర్పాటు చేశారు. తర్వాత మూడు నాలుగు గంటలు విరామం ఇచ్చారు. తర్వాత సాయంత్రం దర్శనం ఏర్పాటు చేశారు. ఉదయం వచ్చిన భక్తులు 11.30 ప్రాంతంలో లోపలికి వెళ్లారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆలయం మూసివేయాల్సి ఉన్నందున ప్రవేశ మార్గాన్ని కూడా మూసివేశారు. లోపల ఉన్న భక్తులు దర్శించుకుని బయటకు వస్తున్న సమయంలోనే.. బయట ఉన్న వారు మళ్లీ సాయంత్రం వరకు వేచి ఉండటం ఎందుకనే ఉద్దేశంతో లోపలికి వెళ్లి దర్శనం చేసుకోవాలని తొందరపడ్డారు. ఒకే మార్గం ఉండటంతో తోపులాట జరిగింది. దీంతో మెట్లపై ఉన్నవారు కింద పడిపోవటంతో తీవ్ర విషాదం చోటు చేసుకుందని మంత్రి లోకేష్ తెలిపారు.

### ఘటన జరిగిన వెంటనే అందరినీ అప్రమత్తం చేశాం

భక్తుల నియంత్రణకు బ్యారికేడ్లు ఏర్పాటు చేసినప్పటికీ.. రద్దీ కారణంగా సరిపోలేదు. బ్యారికేడ్ల ఫౌండేషన్ రెండున్నర అంగుళాలు మాత్రమే చేశారు. ఎక్కువ మంది భక్తులు వచ్చినప్పుడు కనీసం ఆరు అంగుళాలు వేస్తారు. ఇది చేయలేక పోయారు. ఒక పక్క అయితే బ్యారికేడింగ్ తర్వాత నేరుగా సిమెంట్ దిమ్మలు ఉన్నాయి. అటువైపు పడిన వారు తీవ్ర ఇబ్బంది పడి కొంతమంది చనిపోయారు. నాకు సమాచారం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే శిరీషకి ఫోన్ చేశాను. వెంటనే ఆమె బయలుదేరారు. తర్వాత మంత్రి అచ్చెన్నాయుడుకి ఫోన్ చేశాను. అధికారులతో మాట్లాడాను. అందరూ యుద్ధప్రాతిపదికన ప్రాంగణానికి వచ్చి తీవ్రంగా గాయపడిన వారిని శ్రీకాకుళం ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో కొందరిని పలాస ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారని మంత్రి లోకేష్ వివరించారు.

### మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున ఆర్థిక సాయం

ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఘటన జరిగినప్పుడు హెలికాప్టర్‌లో ఉన్నారు. కదిరిలో ల్యాండ్ అయిన వెంటనే ఆయనతో మాట్లాడారు. అప్పటి నుంచి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. సీఎం ఆదేశాల ప్రకారం చనిపోయిన ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందిస్తాం. తీవ్రంగా గాయపడిన వారికి రూ.3 లక్షలు అందజేస్తాం. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని కార్యాలయానికి తెలియజేశాం. ప్రధాని మోదీ కూడా చనిపోయిన వారి కుటుంబానికి రూ.2 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.50వేలు చొప్పున సాయం అందిస్తామని చెప్పారు. చనిపోయిన వారిలో ముగ్గురు తెలుగుదేశం పార్టీ సభ్యులు ఉన్నారు. మా ప్రమాద బీమా కార్యక్రమం ద్వారా వారికి పార్టీ నుంచి రూ.5 లక్షలు అందిస్తామని మంత్రి లోకేష్ తెలిపారు.

### ఇకపై ప్రైవేటు దేవాలయాలపై నిరంతర పర్యవేక్షణ

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాలన్నింటి కార్యక్రమాలు, ముఖ్యమైన తేదీలు.. గతంలో ఎంత మంది భక్తులు వచ్చారు, రాబోయే రోజుల్లో ఎంతమంది భక్తులు వస్తారో ముందే వివరాలు సేకరించి, సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటుచేసి, క్రౌడ్ మానిటరింగ్‌కు టెక్నాలజీ వినియోగించాలని కలెక్టర్లు, ఎస్పీలందరికీ సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. దేవాదాయ శాఖ కింద ఉన్న దేవాలయాలకు ఒక వ్యవస్థ ఉంటుంది. అదే విధంగా ప్రైవేటు వ్యక్తులు దేవాలయాలు నిర్మించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కూడా ఎస్‌వోపీ రూపొందించాలని ఆదేశించారు. దీనిని ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంటోంది. అనుకోకుండా ఘటన జరిగింది. ముఖ్యమంత్రి పర్యటన తర్వాత భవిష్యత్ కార్యాచరణపై మంత్రివర్గం నిర్ణయం తీసుకుంటుంది. దేవాలయ నిర్వాహకులు పాండా 94 ఏళ్ల వ్యక్తి. సమాజంలో మంచి పేరున్న వ్యక్తి. ప్రజలకు దేవుడిని దగ్గర చేయాలనే ఆలోచనతో ఈ దేవాలయాన్ని నిర్మించారు. 12 ఎకరాల్లో రూ.15 నుంచి రూ.20 కోట్ల వరకు ఖర్చు చేశారు. దశల వారీగా దేవాలయాన్ని నిర్మించారు. వివరాలన్నీ సేకరించిన తర్వాత భవిష్యత్ కార్యాచరణను ప్రభుత్వం ప్రకటిస్తుందన్నారు. తక్షణమే చనిపోయిన వారి కుటుంబాలకు మట్టి ఖర్చులకు ప్రతి కుటుంబానికి రూ.10వేలు ప్రభుత్వ తరపున ఆర్థిక సాయం అందజేశామని మంత్రి లోకేష్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ వెంట మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీష తదితరులు పాల్గొన్నారు.









# దైవ దర్శనానికి వచ్చి.. పర లోకాలకు!

- ప్రైవేటు ఆలయంలో తొక్కిసలాట
- 9 మంది మృతి, పలువురికి గాయాలు
- శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో తీవ్ర విషాదం
- ప్రైవేటు వ్యక్తుల నియంత్రణలో ఆలయం
- ఏకాదశి రోజున అంచనాలకు మించి భారీగా భక్తులు రాక
- రద్దీ కారణంగా రెయిలింగ్ ఊడి తొక్కిసలాట
- పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వని నిర్వాహకులు



శ్రీకాకుళం (చైతన్యరథం): దైవ దర్శనానికి వచ్చిన భక్తులు ఊహించని విధంగా మృత్యువాత పడిన తీవ్ర విషాదం శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో చోటుచేసుకుంది. స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం జరిగిన తొక్కిసలాట ఘటనలో 9మంది భక్తులు మృతిచెందారు. పలువురికి తీవ్రగాయాలయ్యాయి. ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. దీంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు.

ఈ దేవాలయం ప్రభుత్వ నిర్వహణలో, దేవాదాయ శాఖ పరిధిలో లేదు. పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉంది. హరిముకుందపండా అనే ఒక వ్యక్తి తనకు చెందిన 12 ఎకరాల సొంత భూమిలో తన సొంత నిధులతో నిర్మించిన ఒక ప్రైవేటు దేవాలయం. ఈ దేవాలయ సామర్థ్యం 2,000 నుంచి 3,000 మంది వరకు మాత్రమే ఉంది. శనివారం ఏకాదశి కావడంతో ఒక్కసారిగా 25,000 మంది వరకు వచ్చారు. అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయడం కానీ... ప్రభుత్వానికి సమాచారం ఇవ్వడం కానీ సదరు వ్యక్తి చేయలేదు. జరిగిన దుర్ఘటనకు ఇదే కారణం.

మొదటి అంతస్తులో ఉన్న ఆలయంలో స్వామివారి దర్శనం కోసం భక్తులు మెట్లు ఎక్కుతుండగా ఈ ఘటన జరిగింది. రద్దీ కారణంగా రెయిలింగ్ ఊడిపడటంతో భక్తులు ఒకరిపై ఒకరు పడటంతో తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. సుమారు 25 మంది గాయపడినట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులను టెక్కలి మండలం రామేశ్వరానికి చెందిన చిన్నమ్మి (50), పట్టిలసారి గ్రామానికి చెందిన రాపాక విజయ (48), వజ్రపుకొత్తూరు మండలానికి చెందిన నీలమ్మ (60), మందసకు చెందిన రాజేశ్వరి (60), బృందావతి (62) నందిగాం మండలానికి చెందిన యశోదమ్మ (56), సోంపేటకు చెందిన నిఖిల్ (13), పలాసకు చెందిన అమ్ముడమ్మగా గుర్తించారు. రూప అనే మరో మహిళ కూడా ప్రాణాలు కోల్పోయింది. ఆమె వివరాలు తెలియాల్సి ఉంది.

### కంట్రోల్ రూమ్

ఈ ఘటనలో 13 మంది క్షతగాత్రులకు పలాస ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగా.. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనకు సంబంధించి బాధితులకు సమాచారం అందించేందుకు అధికారులు శ్రీకాకుళం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సమాచారం కోసం 08942 240557కు ఫోన్ చేసి అవసరమైన సమాచారం తెలుసుకోవచ్చని తెలిపారు.

కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసింది. రెయిలింగ్ ఊడి పడటంతో తొక్కిసలాట చోటు చేసుకుందని, ఘటనాస్థలంలో ఏడుగురు, పలాస ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. ఈ ఘటనలో 13 మందికి గాయాలు కాగా.. క్షతగాత్రులకు పలాస ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది.

### ఇంత మంది వస్తారనుకోలేదు

కాశీబుగ్గ ఘటనపై ఆలయ నిర్వాహకుడు హరిముకుంద్ పండా స్పందించారు. సాధారణంగా ఆలయానికి రెండు వేల మంది వరకు భక్తులు వస్తుంటారని, ఇంత పెద్ద సంఖ్యలో వస్తారని ఊహించలేదని తెలిపారు. ఇంత మంది వస్తారని తెలియక పోలీసులకు సమాచారం ఇవ్వలేదన్నారు. ఆలయంలోనే హరిముకుంద్ పండాతో కలెక్టర్, ఎస్పీ మాట్లాడారు. అనంతరం బాధితులు చికిత్స పొందుతున్న ఆస్పత్రికి వెళ్లారు.

### ప్రభుత్వ ఆధీనంలో లేదు

శ్రీకాకుళం జిల్లాలో తొక్కిసలాట జరిగిన కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయం ప్రభుత్వ నిర్వహణలో లేదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. ఈ ప్రైవేట్ ఆలయం దేవాదాయ శాఖ ఆధీనంలో లేదన్నారు. హరిముకుందపండా అనే ఒక వ్యక్తి తనకు చెందిన 12 ఎకరాల సొంత భూమిలో తన సొంత నిధులతో నిర్మించిన ఒక ప్రైవేటు దేవాలయం అని తెలిపారు.

# ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

## మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల పరిహారం




శ్రీకాకుళం (చైతన్యరథం): కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 9 మంది మృతిచెందడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన బాధాకరం. నా ఆలోచనంతా.. కుటుంబసభ్యులను కోల్పోయిన వారి గురించే. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. మృతులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ.2లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50,000 చొప్పున పరిహారం అందజేస్తామని పీఎంఓ కార్యాలయం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సైతం ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

### అత్యంత విషాదకరం: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



ఆలయ తొక్కిసలాట ఘటన అత్యంత విషాదకరమని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.

### తీవ్రంగా కలచివేసింది: పవన్ కల్యాణ్



కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. కాశీబుగ్గ ఘటన తీవ్రంగా కలచివేసిందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మృతుల కుటుంబాలకు పవన్ కల్యాణ్ తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్తీక ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాటలో తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యానని పేర్కొన్నారు. ఈ విషాదకర ఘటనలో మృతి చెందినవారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులని ఆదేశించారు. వేగంగా సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగానికి తమ ప్రభుత్వం దిశానిర్దేశం చేసిందని తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొంటుందని భరోసా కల్పించారు. ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఈ ఆలయంలో చోటు చేసుకున్న విషాదకర ఘటనపై విచారణ చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్తీక మాసంలో రాష్ట్రంలోని శైవ క్షేత్రాలతోపాటు, ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని వెల్లడించారు. క్యూ లైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని దేవాదాయ శాఖ అధికారులని ఆదేశించారు. మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు.

### సమగ్ర విచారణ: హోం మంత్రి అనిత

కాశీబుగ్గ తొక్కిసలాటపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఎస్పీ సహా పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడి సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. శనివారం ఏకాదశి కావడం వల్ల మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో గుడికి వచ్చారని వెల్లడించారు. వేంకటేశ్వర స్వామి దర్శనానికి భక్తులు వెళ్లిన సమయంలో ఈ తొక్కిసలాట జరిగిందని వివరించారు. మొదటి అంతస్తులో స్వామివారి ఆలయం ఉంటుందని.. మెట్లు ఎక్కే సమయంలో రైలింగ్ విరిగిపడి ఈ దుర్ఘటన జరిగిందని వెల్లడించారు. రైలింగ్‌తో పాటు భక్తులు పడిపోవడంతోనే ఇంతమంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణకు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.



భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటామని హోం మంత్రి స్పష్టం చేశారు. ఒకేసారి 15 వేల మంది వచ్చేసరికి తోపులాట జరిగిందన్నారు. ఏది ఏమైనప్పటికీ ఇది చాలా విషాదకర ఘటన అని తెలిపారు. భక్తులు ఎవరూ ఆందోళనకి గురికావొద్దని ధైర్యం చెప్పారు. ఫైర్, పోలీస్ శాఖల అధికారులు తక్షణం సహాయ కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు.



ఈ ఘటనలో చనిపోయిన కుటుంబసభ్యులందరికీ తన ప్రగాఢమైన సానుభూతి తెలిపారు. సింహాచలం, తిరుపతి ఘటనల తర్వాత ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు. పర్వదినాల సమయంలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు సైతం ఏర్పాటు చేస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

### మృతుల కుటుంబాలకు మంత్రి ఆనం సానుభూతి



తొక్కిసలాట దుర్ఘటనపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటన గురించి దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సమాచారం అందిన వెంటనే జిల్లా మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీషతో మాట్లాడిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందచేయాలని అదేశించారు. మంత్రి ఆనం ఆదేశాలతో ఉన్నతాధికారులు హుటాహుటిన శ్రీకాకుళం బయలుదేరారు.

### మంత్రి దుర్గేష్ తీవ్ర దిగ్భ్రాంతి



శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిలాట ఘటనపై మంత్రి కందుల దుర్గేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భక్తుల మరణం ఆవేదనకు గురి చేసిందని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఘటనలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఉత్తరాంధ్ర చిన్న తిరుపతిగా పేరుగాంచిన కాశీబుగ్గ ఆలయంలో ఏకాదశి పర్వం సందర్భంగా భక్తుల తాకిడి భారీగా ఉంటుందని అంచనా వేసి ఏర్పాట్లు పకడ్బందీగా చేసి ఉంటే ఈఘటన జరిగేదికాదని అభిప్రాయపడ్డారు. దర్శనాల సమయంలో ఉదాసీనత పనికిరాదని హెచ్చరించారు. భక్తులకు ఏర్పాట్ల విషయంలో ఆలయాల్లో తగు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.











## ఆసుపత్రిలో బాధితులకు
# మంత్రి లోకేష్ ఆత్మీయ పరామర్శ





శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో తొక్కిసలాట విషయం తెలిసిన వెంటనే మంత్రి లోకేష్ హుటాహుటిన సంఘటనా స్థలానికి బయలుదేరారు. హైదరాబాద్ నుండి విశాఖకు విమానంలో వెళ్లి అక్కడి నుండి రోడ్డు మార్గంలో కాశీబుగ్గ చేరుకున్నారు. పలాస కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఆత్మీయంగా పరామర్శించారు. ఆసుపత్రి వార్డుల్లో ప్రతి పడక దగ్గరకు వెళ్లి బాధితులందరినీ పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి అందుతున్న వైద్యం నాణ్యత గురించి కూలంకషంగా అడిగి తెలుసుకున్నారు. ఈ బాధలో మేము మీకు అండగా ఉంటాం. మీ చికిత్సకయ్యే ఖర్చు, ఇతర సహాయం... ప్రతీ విషయం ప్రభుత్వం చూసుకుంటుంది. ధైర్యం కోల్పోవద్దు. మేము అన్ని విధాలా మీకు అండగా నిలబడతామంటూ బాధితులకు మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు. అనంతరం శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను, వారి కుటుంబ సభ్యులను మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. ఆయన వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు అనిత, అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే గౌతు శిరీష తదితరులు ఉన్నారు.

## తొక్కిసలాట ఘటన..
## సహాయక చర్యల్లో మంత్రి అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట ఘటన సమాచారం తెలిసిన వెంటనే జిల్లాకు చెందిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించారు. క్షతగాత్రులకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధిత కుటుంబాలను ప్రత్యక్షంగా ఓదార్చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ప్రైవేటు వ్యక్తులు నిర్వహిస్తున్న ఈ ఆలయంలో ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మృతి చెందిన విషయం అత్యంత బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆలయాల్లో రద్దీ నియంత్రణకు అదనపు దళాలు ఏర్పాటు చేయటంతో పాటు, అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పలాస ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రి అచ్చెన్నాయుడు పరామర్శించారు.



# జీఎస్టీ వసూళ్లలో ఏపీ సత్తా

- అక్టోబర్ నెలలో 8.77 శాతం వృద్ధి
- పన్ను రేట్లు తగ్గినా పెరిగిన వసూళ్లు
- రాష్ట్ర ఆర్థిక ప్రగతికి శుభపరిణామం

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వరుసగా ఏడో నెలలోనూ తన సత్తాను ప్రదర్శించింది. అక్టోబర్ 2025లో రాష్ట్ర నికర జీఎస్టీ వసూళ్లు రూ.3,021 కోట్లకు చేరి, గత ఏడాదితో (అక్టోబర్ 2024)పోలిస్తే 8.77శాతం వృద్ధిని నమోదు చేశాయి. 2017లో జీఎస్టీ విధానం అమలులోకి వచ్చిన తర్వాత అక్టోబర్ నెలలో నమోదైన వసూళ్లలో ఇది రెండో అత్యధిక రికార్డు కావడం విశేషం.

ఈ ఏడాది సెప్టెంబర్ 22 నుండి అమలులోకి వచ్చిన 'జీఎస్టీ 2.0 సంస్కరణలు' కారణంగా పలు వస్తువులు, నిత్యావసరాలపై పన్ను రేట్లు తగ్గినప్పటికీ రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లలో గణనీయమైన వృద్ధి కనిపించటం విశేషం. నిత్యావసరాలు, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఔషధాలు (ఫార్మా), సిమెంట్ వంటి ప్రధాన వస్తువులపై పన్ను రేట్లు తగ్గించారు. లైఫ్ ఇన్సూరెన్స్, మెడికల్ ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీని పూర్తిగా ఉపసంహరించారు. పన్ను రేట్లు తగ్గినప్పటికీ వసూళ్లు తగ్గకపోగా, గణనీయంగా పెరగడం రాష్ట్ర ఆర్థిక వృద్ధి స్థిరత్వానికి అద్దం పడుతోంది. పన్ను తగ్గింపుల వల్ల పెరిగిన వినియోగం, పటిష్టమైన పన్నుల పాలనా వ్యవస్థ వల్లే ఈ అసాధారణ ఫలితం సాధ్యమైందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. కేవలం వినియోగం పెరగడం మాత్రమే కాదు, పన్ను ఎగవేతలను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకున్న పకడ్బందీ చర్యలు కూడా అక్టోబర్ వసూళ్లలో కీలక పాత్ర పోషించాయి. అధునాతన డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను ఉపయోగించి పన్ను ఎగవేత, ఇన్‌పుట్ టాక్స్ క్లెయిమ్‌లలోని అక్రమాలను గుర్తించారు. గతంలో పెద్ద మొత్తంలో పన్ను చెల్లించి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటర్నులు దాఖలు చేయని డిఫాల్టర్లపై ప్రత్యేక నిఘా ఉంచి,వారి ఆస్తులు, బ్యాంక్ ఖాతాలను గుర్తించి వేగవంతంగా రికవరీ చర్యలు చేపట్టారు.


2025-26 ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి వరుసగా ఏడు నెలలు (ఏప్రిల్ నుండి అక్టోబర్ వరకు) నికర జీఎస్టీ వసూళ్లు, అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలోని ఆయా నెలల కంటే ఎక్కువగా నమోదయ్యాయి. ఇది రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు, వినియోగం స్థిరంగా, ఆరోగ్యకరంగా పెరుగుతున్నట్లు స్పష్టంగా సూచిస్తోంది. జీఎస్టీ మాత్రమే కాక, అన్ని రంగాల ఆదాయాలను (పెట్రోలియం, మద్యంపై వ్యాట్, ప్రొఫెషనల్ ట్యాక్స్ సహా) కలిపి చూస్తే, అక్టోబర్ 2025లో మొత్తం వసూళ్లు రూ.4,458 కోట్లకు చేరాయి. గత ఏడాదితో పోలిస్తే ఇది 8.03 శాతం వృద్ధి.

పన్ను రేట్లు తగ్గినా, వసూళ్లలో వృద్ధి కొనసాగడం అనేది ప్రభుత్వ సమర్థవంతమైన పన్నుల నిర్వహణ, వినియోగదారుల కొనుగోలు శక్తి మెరుగుపడటాన్ని సూచిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఇదొక శుభపరిణామం.

## ఆర్సెలర్ మిట్టల్, నిప్పాన్ స్టీల్స్..

# పర్యావరణ అనుమతికి గ్రీన్ సిగ్నల్!

- ఫలించిన మంత్రి లోకేష్ కృషి
- 8.2 మిలియన్ టన్నుల ప్రాజెక్టు పనుల ప్రారంభానికి సర్వం సిద్ధం
- రికార్డు సమయంలో 14 నెలల్లోనే భూమి, ప్రధాన అనుమతులన్నీ పూర్తి
- ఈ నెల 14-15 తేదీల్లో సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ సందర్భంగా భూమిపూజ



అమరావతి (చైతన్యరథం): పారిశ్రామికాభివృద్ధిలో శరవేగంగా దూసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్ మరో కీలకమైన మైలురాయిని అధిగమించింది. అనకాపల్లి సమీపంలో ఆర్సెలర్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్స్ (ఏఎం/ఎన్ఎస్) సంస్థ 8.2 మిలియన్ టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో ఏర్పాటు చేయబోతున్న ఉక్కు కర్మాగారానికి భారత పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ (వీశీజుఖీ) ఎక్స్‌పర్ట్ అప్రైజల్ కమిటీ (జూూజ) పర్యావరణ అనుమతికి సిఫారసు చేసింది. రూ. 1.5 లక్షల కోట్ల పెట్టుబడితో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేయనున్న ఈ స్టీల్ ప్లాంట్ భారతదేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ఉక్కు తయారీ కర్మాగారంగా రికార్డు సృష్టించనుంది. ఈ నెల 14-15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించనున్న పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు భూమిపూజ చేయనున్నారు. ఏఎం/ఎన్ఎస్ కర్మాగారాన్ని వివిధ దశల్లో అభివృద్ధి చేస్తారు. మొదటి దశలో 8.2 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపడతారు. చివరి దశల్లో దీనిని 24 మిలియన్ టన్నుల వరకు విస్తరించనున్నారు. ఈ పరిశ్రమను అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు లోబడి అతితక్కువ వాయు కాలుష్యం ఉండేలా, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఏర్పాటుచేయనున్నారు.

### మంత్రి లోకేష్ కృషి

ఈ కర్మాగారం పూర్తి స్థాయిలో ప్రారంభమైతే, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో ప్రధాన పరిశ్రమగా ఉంటుంది. దీనికి అనుబంధంగా ఉక్కు ఆధారిత ఔట్‌పుట్ యూనిట్లు, మిషనరీ తయారీ క్లస్టర్లు, లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌లు మొదలైనవి అభివృద్ధి చెందుతాయి. ఏఎం/ఎన్ఎస్ (ఆర్సెలర్ మిట్టల్ - జపాన్ సంస్థ నిప్పాన్ స్టీల్ ల సంయుక్త భాగస్వామ్యం)తో 2024 ఆగస్టులోనే రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చర్చలు జరిపారు. భారతదేశంలో అత్యుత్తమ ఉక్కు తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు భూమి, విధాన పరమైన మద్దతును ఏఎం/ఎన్ఎస్ కోరింది. ప్రభుత్వం మూడే నెలల్లో అవసరమైన భూమిని కేటాయించి, పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులు మంజూరయ్యే వరకు సింగిల్-విండో మాధ్యమంగా తక్షణమే పూర్తి సహాయ, సహకారాలను అందించింది. తాజాగా వచ్చిన వీశీజుఖీ అనుమతి ద్వారా ప్రాజెక్ట్‌కు 14 నెలల్లోనే అన్ని ప్రధాన అనుమతులూ పూర్తయినట్లయింది. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పెట్టుబడుల ఆకర్షణకు అనుసరిస్తున్న ప్రొయాక్టివ్ విధానానికి ఇది అద్దం పడుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలుచేస్తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలు, పారదర్శక పాలన, మౌలిక వసతులపై ఉన్న ప్రత్యేక దృష్టి కారణంగా, ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా మారింది.

### ఏపీ ప్రభుత్వ వేగం అద్భుతం: ఆదిత్య మిట్టల్

ఆర్సెలర్ మిట్టల్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈవో ఆదిత్య మిట్టల్ మాట్లాడుతూ తాము కోరిన వెంటనే భూమిని కేటాయించి, మాకు అందజేయడం, అవసరమైన అన్ని అనుమతులు శరవేగంతో కల్పించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వేగం మమ్మల్ని మంత్రముగ్ధుల్ని చేసిందన్నారు. తాముము కేవలం ఉక్కు కర్మాగారం కాకుండా పరిశ్రమలో వినూత్నశైలి, సుస్థిరత, కొత్త ఉద్యోగ అవకాశాలకు ముఖ్య కేంద్రంగా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దాలని భావిస్తున్నామని చెప్పారు.

### ప్రభుత్వ సమర్థతకు నిదర్శనం: మంత్రి లోకేష్

ఏపీ మంత్రి నారా లోకేష్ (ఐటీ, ఎలక్ట్రానిక్స్, హెచ్ఆర్‌డీ, ఆర్టీజీఎస్) మాట్లాడుతూ అతితక్కువ సమయంలో ఈ ప్రాజెక్ట్‌కు అనుమతులు మంజూరు చేయడం.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వేగం, పారదర్శకత, సమర్థ పరిపాలనా విధానాలను తెలియజేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా పారిశ్రామిక సహాయక వ్యవస్థను అభివృద్ధి చేశాం. ఏఎం/ఎన్ఎస్ ప్లాంట్ తీరప్రాంత ఉక్కు పరిశ్రమల్లో కీలక హబ్‌గా నిలుస్తుంది. లక్షల ఉద్యోగ అవకాశాలు, స్థానిక ఉత్పాదకత, ఎగుమతులు, నైపుణ్య అభివృద్ధి విభాగాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ సందర్భంగా పరిశ్రమకు పునాదిరాయి వేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంస్థల సీఈవోలు, పాలసీ మేకర్లు, పరిశ్రమల ప్రముఖులు పాల్గొంటారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రాంతీయ మౌలిక వసతుల అభివృద్ధికి బలం చేకూరుతుంది. విజయనగరం-అనకాపల్లి- కాకినాడ పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధి చెంది, భారతదేశాన్ని ప్రపంచ స్థాయిలో సుస్థిర ఉక్కు తయారీదారుగా నిలపడంలో కీలకంగా నిలుస్తుంది.

# సీఎం చంద్రబాబే మాకు మార్గదర్శకుడు

- ప్రాణనష్టం లేకుండా తుఫాన్‌ను ఎదుర్కొన్నాం
- సమర్థ నాయకత్వంలో పనిచేయడం తమ అదృష్టం
- మంత్రులు అనిత, కందుల, స్వామి, సుభాష్ ప్రశంసలు
- సీఎం చేతులమీదుగా మొంథా ఫైటర్ అవార్డుల స్వీకరణ





అమరావతి(చైతన్యరథం): మొంథా తుఫాన్ సహాయక చర్యల్లో భాగంగా అత్యుత్తమంగా పనిచేసిన మంత్రులు, అధికార యంత్రాంగాన్ని సీఎం చంద్రబాబు అభినందించారు. ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో శనివారం ఈ కార్యక్రమం జరిగిం ది. మొంథా ఫైటర్ అవార్డు, ప్రశంసాపత్రంతో మంత్రులను సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రులు సీఎం చంద్రబాబే తమకు మార్గదర్శకుడని..ఆయన ఆర్టీజీఎస్‌లో అప్రమత్తం చేస్తూ నిరం తరం సమీక్షలు చేయడంతో తాము సంసిద్ధులమై సేవలు అందించామని తెలిపారు.

### హోంమంత్రి అనితకు ప్రశంసలు

మొంథా తుపానులో ప్రజలకు అండగా నిలిచిన హోంమం త్రి వంగలపూడి అనితను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినం దించారు. ఉండవల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ఆమెకు ప్రశంసా పత్రం, ఉత్తమ సేవా అవార్డును అందజేసి సన్మానించారు. తుఫాన్ సమయంలో ప్రజల రక్షణ, సహాయక చర్యల సమన్వయంలో కీలక పాత్ర పోషించినందుకు సీఎం ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ప్రజా సేవలో ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిన మార్గం మాకు దిశానిర్దే శమన్నారు. ఆయన నుంచే ప్రజలకు సేవ చేయడం నేర్చుకున్నా మని చెప్పారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు చేతులమీదుగా 'సైక్లోన్ మొంథా ఫైటర్' సర్టిఫికెట్ స్వీకరించడం, ప్రశంసలు అందుకోవడం నా జీవితంలో మర్చిపోలేని అనుభవమన్నారు. ముఖ్యమంత్రి మార్గదర్శకంలోనే మొంథా తుఫాను సమయంలో ఒక్క ప్రాణం కూడా కోల్పోకుండా కాపాడగలిగామని అన్నారు. తుఫాను సమయంలో ప్రజలకు అండగా నిలిచిన ప్రతిఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

### కందుల దుర్గేష్‌కు సన్మానం

నిడదవోలు నియోజకవర్గంలో అత్యుత్తమంగా పనిచేసినందుకు మంత్రి కందుల దుర్గేష్‌ను ఘనంగా సన్మానించారు. సైక్లోన్ మొంథా ఫైటర్‌గా గౌరవిస్తూ మెమొంటోతో పాటు సన్మాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడు తూ ఆర్టీజీ సెంటర్ నుంచి రియల్ టైమ్‌లో పర్యవేక్షిస్తూ సీఎం చంద్రబాబు తుఫాన్‌పై అప్రమత్తం చేయడంతో ప్రాణనష్టం జర గలేదన్నారు. సమర్ధ పాలనలో సమష్టి కృషి వల్లే మొంథా తుఫాన్ ను దీటుగా ఎదుర్కొని విజయం సాధించామని వెల్లడించారు. తుఫాన్ ఎదుర్కోవడంలో సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

### మంత్రి స్వామికి సీఎం అభినందన

మొంథా తుపానులో ప్రజలకు అండగా నిలిచిన మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పనితీరును ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. ఉండవల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మెమొంటోలు, సర్టిఫికెట్‌ను అందజేసి ఉత్తమ సేవా అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు చూపు వల్ల తుఫాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నాం. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్ ఆర్టీజీఎస్ ద్వారా తుఫాన్‌పై నిరంతరం సమీక్షిస్తూ అధికారులు, కూటమి క్యాడర్‌ను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారు. ప్రభుత్వ ముందస్తు అప్రమత్త త వల్ల ప్రాణ, పశు నష్టం నివారించగలిగాం. తుఫాన్ సమయం లో కలెక్టర్ నుంచి గ్రామ సచివాలయాల ఉద్యోగుల వరకు అంతా కష్టపడి పనిచేశారని డోలా పేర్కొన్నారు. తుఫాను సమయంలో ప్రజలకు అండగా నిలిచిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

### మంత్రి సుభాష్‌కు అభినందన


ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మొంథా తుఫాన్‌లో మెరుగైన సేవలు అందించిన కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను ప్రశంసా పత్రం, జ్ఞాపికతో సత్కరించారు. అటు కోనసీమ జిల్లాలోనూ, ఇన్‌చార్జి మంత్రిగా ఉన్న కృష్ణా జిల్లాలోనూ తీసుకున్న మెరుగైన తుఫాను సహాయక చర్యలు పట్ల సీఎం ప్రత్యేకంగా అభినందించారు.





# పోలవరం నిర్వాసితులకు..
# రూ.1000 కోట్లు పంపిణీ

- వేలేరుపాడులో పండుగ వాతావరణంలో అందించిన మంత్రి నిమ్మల
- 2026 జూన్‌కి ఫేజ్ -1 నిర్వాసితులందరికీ పూర్తిస్థాయి పరిహారం ఇస్తామని స్పష్టీకరణ
- దళారులను నమ్మి మోసపోవద్దని హితవు
- ప్రాజెక్ట్ నిర్మాణం, నిర్వాసితుల పునరావాసానికి సమ ప్రాధాన్యం ఇస్తామని ఉద్ఘాటన




ఏలూరు (చైతన్యరథం): పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటు, నిర్వాసితులను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టంచేశారు. ఏలూరుజిల్లా వేలేరుపాడులో శనివారం పండుగ వాతావరణంలో జరిగిన సభలో నిర్వాసితులకు రూ.1000కోట్లు పంపిణీ చేశారు. నిర్వాసితులకు భూసేకరణ, పునరావాసం పరిహారం నగదును బ్యాంకు ఖాతాల్లో జమచేసే కార్యక్రమం పూర్తిచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల చిత్రపటాలకు నిర్వాసితులతో కలిసి పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ చారిత్రక పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి త్యాగధనులైన నిర్వాసితులందరికీ పరిహారం అందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయనకు కొండంత అండగా నిలిచిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వీరికి కేంద్రం నుంచి సంపూర్ణ మద్దతునిచ్చిన ప్రధానమంత్రి మోదీకి మనమంతా ప్రత్యేక ధన్యవాదాలు తెలపాలని పిలుపునిచ్చారు. నాడు, నేడు కూడా చంద్రబాబు హయాంలోనే నిర్వాసితులకు న్యాయం జరిగిందని రామానాయుడు స్పష్టం చేశారు. అందులో భాగంగానే 2016లో రూ.700కోట్ల రూపాయలు పంపిణీ చేసిన సంగతిని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈఏడాది జనవరిలో రూ.900 కోట్లు ఇచ్చామన్నారు. ఇప్పుడు రెండోసారి రూ.1000 కోట్లు నిర్వాసితుల ఖాతాల్లో జమవుతున్నాయని వివరించారు. భవిష్యత్తులో కూడా నిర్వాసితులందరినీ కూటమి ప్రభుత్వం నిండు మనసుతో ఆదరిస్తుందన్నారు. వారికి అండగా నిలబడుతుందన్నారు.

### వైసీపీ పాలనలో విధ్వంసం

5ఏళ్ళ వైసీపీ పాలనలో పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేశారు. నిర్వాసితులందరినీ గాలికి వదిలేశారు.. ఆశ్రయం కోల్పోయిన నిర్వాసితులు వరదల సమయంలో పడ్డ కష్టాలు అందరికీ తెలుసు అన్నారు. 2014-19 మధ్య కాలంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 72% ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తే.. 2019- 24 మధ్య వైసీపీ అరాచక ప్రభుత్వం మూడు శాతం కూడా పూర్తి చేయలేకపోయిందని విమర్శించారు. పోలవరం నిర్మాణ ప్రగతిని పాతికేళ్ళు వెనక్కి నెట్టేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం నిర్మాణాన్ని గాడిలో పెట్టడంతో పాటు, ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన నిర్వాసితులందరికీ అండగా నిలబడ్డ విషయాన్ని గుర్తించాలన్నారు. అన్యాయం చేసిన వైసీపీని, జగన్మోహన్ రెడ్డిని రాజకీయాలకు దూరంగా ఉంచాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. నాడు జగన్ పాలనలో నిర్వాసితులు తమను తెలంగాణాలో కలిపేయమని రోడ్డెక్కి అందోళన చేసిన పరిస్థితిని మంత్రి గుర్తు చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో పునరావాస కాలనీల నిర్మాణానికి ఒక్క బస్తా సిమెంట్ గానీ, నిర్వాసితులకు ఒక్క రూపాయి నష్టపరిహాం గానీ ఇవ్వలేదని మంత్రి దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు ఇచ్చిన రూ.3385 కోట్ల రియింబర్స్‌మెంట్ నిధులను కూడా, ప్రాజెక్టు నిర్మాణానికి గానీ, నిర్వాసితులకు గానీ, అందించకుండా దారి మళ్లించారని మంత్రి రామానాయుడు విమర్శించారు.

### ప్రాజెక్ట్ పూర్తికి ఆరు నెలలు ముందే..

కూటమి ప్రభుత్వ హయాంలో ఫేజ్ 1 కింద 41.15 మీటర్ల కాంటూరులో, 2026 జూన్ నాటికి సహాయ, పునరావాసం, ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. పునరావాసం, కాలనీల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన కోసం సుమారు రూ.739 కోట్లతో ఇటీవలే టెండర్లు పూర్తయ్యాయని ప్రకటించారు. ప్రస్తుతం 75 నిర్వాసిత కాలనీల్లో 49 నిర్మాణంలో ఉన్నాయన్నారు. సమాంతరంగా మౌలిక సదుపాయాలు కల్పనకు కూడా కృషి చేస్తున్నామన్నారు. తొలిదశ ఆర్అండ్ఆర్ 2026 జూన్ లోపు పూర్తి చేస్తామని చెప్పారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. భూసేకరణ, పరిహారం విషయంలో దళారుల పాత్ర ఉంటే నాన్ బెయిలబుల్ కేసులు పెట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. 2027 డిసెంబర్ కల్లా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. అందుకు ఆరు నెలలు ముందే ఫేజ్ -2 నిర్వాసితుల పరిహారం, తదితర సమస్యలు పరిష్కరిస్తామని రామానాయుడు స్పష్టం చేశారు.

---

# తుఫాన్‌తో నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం



- ధ్వంసమైన రోడ్లు, వంతెనలను మరమ్మతులు
- విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అమరావతి(చైతన్యరథం): రైతులను నష్టపోనివ్వం మొంథా తుఫాన్‌తో తీవ్రంగా నష్టపోయిన రైతులను అన్నివిధాలుగా ఆదుకుంటామని విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ భరోసా ఇచ్చా రు. బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్‌తో కలిసి అద్దంకి మండలం కుంకుపాడు, మోదేపల్లి, కొటికలపూడి, పార్వతీపురం గ్రామాలలో తుఫాను ప్రభావిత ప్రాంతాలను ఆయన పరిశీలించారు. రెవెన్యూ, వ్యవసాయ అధికారుల సమక్షంలో ఎన్యూమరేషన్ కార్యక్రమం ఇప్పటికే ప్రారంభమైందని, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అదేవిధంగా ధ్వంస మైన రోడ్లు, వంతెనలను మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

### సంక్షేమ పెన్షన్లతో పేదలకు ఊరట

బడుగు, బలహీన వర్గాల ప్రజలందరూ సంతోషంగా ఉండా లన్న ధ్యేయంతోనే సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా అద్దంకి నియోజకవర్గం పరిధిలోని అద్దంకి మండలం చక్రాయపాలెం గ్రామంలో శనివా రం మంత్రి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి సంక్షేమ పింఛన్లను పంపిణీ చేశారు. అర్జీలు ఇచ్చిన వారి సమస్యలను త్వరిగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

### కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతోనే డీఎస్సీ ద్వారా 16,300 పైగా ప్రభుత్వ టీచర్ పోస్టులను సీఎం చంద్రబాబు నాయుడు భర్తీ చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ ఈడీసీఏపీ సహకారంతో అద్దంకి మండలం జిల్లా పరిషత్ ప్రాథ మిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 125 సైకిళ్లను ఉచితంగా అందజేశారు. విద్యార్థులు ఎవరూ పాఠశాలకు ఆలస్యంగా రాకుం డా బాగా చదివి పోటీతత్వంతో పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే ప్రతి ఏటా ఖాళీ అవుతున్న టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని తెలిపారు.

---

# గల్లంతైన హాస్టల్ విద్యార్థి ఆచూకీ కనుక్కోండి

## బీసీ సంక్షేమ మంత్రి సవిత ఆదేశం



మరావతి(చైతన్యరథం): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం బీచ్‌లో బీసీ హాస్టల్ విద్యార్థి గల్లంతు కావ డంపై బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యార్థి ఆచూకీ కోసం విస్తృతంగా గాలించాలని..కోస్టుగార్డులు, గజ ఈతగాళ్ల సాయం తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను, డీబీసీడబ్ల్యూను ఆదేశించారు. విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారమందించాలని డీబీసీడబ్ల్యూవో శ్రీదేవి, బీసీ సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రాజును ఆదేశించారు. కలెక్టర్ విజయతోనూ ఫోన్‌లో మాట్లాడారు.

### సముద్ర స్నానానికి వెళ్లి..

రావికమతంలోని తోటవానిపాలెం గ్రామానికి చెందిన సూర్రెడ్డి భానుప్రసాద్ పదో తరగతి చదువుతున్నాడు. పరవాడ మండలం తానం బీసీ హాస్టల్‌లో ఉంటూ తుఫాన్ సెలవుల అనంతరం శుక్రవారం సాయంత్రం హాస్టల్‌కు వచ్చాడు. శనివారం హాస్టల్‌లో ఎఫ్ఆర్ఎస్ వేసి అదే హాస్టల్‌లో ఉంటున్న తోటి స్నేహితులు పదో తరగతి విద్యార్థి ఎం.చందు, తొమ్మిదో తరగతి విద్యార్థి ఎస్.రామ చంద్రతో కలిసి తాము చదువుతున్న తానం ఉన్నత పాఠశాలకు శనివారం ఉదయం వెళ్లారు. వారు స్కూల్‌కు వెళ్లకుండా పూర్వ బీసీ హాస్టల్ విద్యార్థి ఎన్.సిద్ధుతో కలిసి పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం బీచ్‌కు వెళ్లారు. స్నానానికి సిద్ధ మవుతుండగా సముద్రం ఉధృతంగా ఉందని అక్కడే ఉన్న జాలర్లు హెచ్చరించారు. పట్టించుకోకుండా భానుప్రసాద్‌తోపాటు చందు,రామ చంద్ర, సిద్ధూ సముద్రంలోకి వెళ్లి అలలఉధృతికి లోపలికి కొట్టు కుపోయారు. అదేసమయంలో అప్రమత్తమైన జాలర్లు చందు, రామ చంద్ర, సిద్ధూనుకాపాడారు. అప్పటికే భానుప్రసాద్ అలల ఉధృతికి గల్లంతయ్యాడని జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి శ్రీదేవి తెలిపారు. నాలుగు కోస్ట్ గార్డ్ బృందాలతో పాటు గజ ఈతగాళ్లు గల్లంతైన విద్యార్థి తీవ్రంగా గాలిస్తున్నారన్నారని మంత్రి సవితకు తెలిపారు.

# పీ4తో పేదల జీవితాల్లో వెలుగులు నింపుదాం



- నియోజకవర్గంలో ప్రతిఒక్కరికీ అండగా ఉంటా
- కొల్లు ఫౌండేషన్‌తో విద్య, ఉపాధికి తోడ్పాటు
- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- పెద్దపట్నంలో యానాది కుటుంబాల దత్తత

మచిలీపట్నం(చైతన్యరథం): పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వం ప్రకటించిన పీ4 కార్యక్రమ లక్ష్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈమేరకు పెన్షన్ పంపిణీ కోసం రూరల్ మండలం పెద్దపట్నంలో పర్యటించిన మంత్రి అక్కడ నివాసం ఉంటున్న యానాది కుటుంబాలను పీ-4 కింద దత్తత తీసు కుంటున్నట్లు ప్రకటించారు. యానాది కుటుంబాల స్థితిగతులను చూసి చలించి పోయారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా ఇంకా తిండికి, బట్టకు, నిలువ నీడ కోసం ప్రజలు కష్టాలు పడడం బాధాకరం అన్నారు. ఆ కుటుంబాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సరైన గుర్తింపు కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అందడం లేదని చెప్పడంతో.. తక్షణమే ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఇప్పించాలని, ఇళ్ల స్థలాలు కేటాయించాలని అధికారు లను ఆదేశించారు. చిన్న చిన్న గుడిసెల్లో నివాసం ఉండడం, ఉపాధి లేక తిండికీ సతమతమవుతున్నామని తెలియ జేయడంతో మంత్రి చలించి పోయారు.

ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.50 లక్షల చొప్పున నిధులు అందిస్తుండగా, అవసరం మేరకు ఎస్టీ కార్పొరేషన్ నుంచి కూడా నిధులు ఇప్పించాలని అధికారులను ఆదేశించా రు. కొల్లు ఫౌండేషన్ ద్వారా పిల్లల చదువులకు, కుటుంబంలోని వారికి ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, టీడీపీ రూరల్ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, లంకె నారాయణ ప్రసాద్, మీనవల్లి నాగేశ్వరరావు, గడిదేశి రవి, అధికా రులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# వరదలు వచ్చినా ఒకటో తారీఖునే పింఛన్లు



- అదే సీఎం చంద్రబాబు నిబద్ధత
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పింఛన్ల కోసం ఏడాదికి రూ.32 వేల కోట్లు
- పేదల కళ్ళలో ఆనందమే సీఎం ఆశయం
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి

టంగుటూరు (చైతన్యరథం): భారీ వర్షాలు, తుఫాను వచ్చినా ప్రజలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అంద టంలో ఎలాంటి జాప్యంజరగరాదన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనఅని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. శనివారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పింఛన్ల కోసం ఏడాదికి రూ.32 వేల కోట్లను పేదలకు ఇస్తున్నామన్నారు. పేదల కళ్ళలో ఆనందం చూడాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు ఆశయమని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు ఆయన చెప్పారు. తల్లికి వందనం, దీపం, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ, మెగా డీఎస్సీ వంటి సూపర్ సిక్స్ హామీలన్నీ 16 నెలల్లోనే అమలు చేశామన్నారు. మొంథా తుఫాను సమయంలో ప్రాణ నష్టం జరగకుండా ముఖ్యమంత్రి నిరంతరం సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేసినట్లు వివరించారు. చరిత్రలో ఎన్నడు లేనట్లుగా ప్రభుత్వం చురుకుగా వ్యవహరించడం వలన ప్రాణనష్టాన్ని నివారించగలిగామని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# పెన్షన్ల పెంపు చారిత్రాత్మక నిర్ణయం

- నిరాధారణకు గురైన నిరుపేదలకు వరం
- గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి



ఏలూరు/చాట్రాయి(చైతన్యరథం): చాట్రాయి మండలం నరసింహారావుపాలెం కొత్త అర్జునవాడ, మెయిన్ రోడ్డు, సాగర్ బజార్లో శనివారం అవ్వ తాతలు, దివ్యాంగులు, వితంతువులు, తదితర ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లును ఇంటింటికి స్వయంగా వెళ్ళి నిరాధారణకు గురైన నిరుపేదలు యోగక్షేమాలను, ఆరోగ్య వివరాలను, గ్రామ, కుటుంబ సమస్యలను అడిగి తెలుసుకుని గృహ నిర్మాణ, సమాచార మంత్రి కొలుసు పార్థసారథి లబ్ధిదారు లకు నగదును అందజేశారు. ముందుగా గ్రామ ప్రజలు, మహిళలు పూలమాలలు వేసి, మంత్రికి ఘనస్వాగతం పలికాను. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజలు అడిగిన కొన్ని సమస్యలను వెనువెంటనే పరిష్కరించారు. కొందరు ఇల్లు కావాలని అడగగా వెంటనే దరఖాస్తులు పెట్టుకుంటే వెంటనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. చాట్రాయి మండలంలో 100 మందికి పైగా గొర్రెల పెంపకందారులను గుర్తించి ఒక్కొక్కరికి రూ.4 లక్షలు చొప్పున నాలుగు కోట్లు మంజూరుకు అధికారులు చర్యలు చేపట్టేలా బ్యాంకు అధికారులతో మాట్లాడాలని సూచించారు. చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఒకే రోజున ఒకేసారి పెద్ద ఎత్తున పింఛన్లును సొమ్ముపెంచి ప్రతినెల ఇంటింటికి వెళ్ళి నిరుపేద కుటుంబాలను కలుసుకుని వారి యోగక్షేమాలు, కుటుంబ ఆరోగ్య ఆర్థిక పరిస్థి తులను అడిగి తెలుసుకుని పింఛన్ల సొమ్ము అందజేస్తున్నామని అన్నారు. వృద్ధులు, వితంతువులకు రూ.3 వేలు నుంచి రూ.4 వేలకు, దివ్యాంగులకు రూ.3 వేల నుంచి రూ.6 వేలకు, బెడ్ రెస్టులో ఉన్న వారికి రూ.10 వేలు, రూ.15 వేలు చొప్పున పెంచి అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పట్టిందని, పనిచేసే ప్రభుత్వానికి, పనిచెయ్యని ప్రభుత్వానికి తేడాను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఏ ఆదరణ లేక నిరాధారణకు గురైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల పట్ల కూటమి ప్రభుత్వానికి మానవత్వం ఉందన్నారు. గత ప్రభుత్వం హంగుఆర్భాటాలు, రంగులు మీద పెట్టిన శ్రద్ధ వృద్ధు లు, వితంతువులు, దివ్యాంగులపై పెట్టలేదని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధికంగా పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహశీల్దారు జి.బద్రు, ఎంపీడీవో బి.ఎ.సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతల మాటలు నమ్మితే అధోగతే

- మంత్రి నిమ్మల రామానాయుడు
- చేనేత కార్మిక కుటుంబాలకు సరుకులు
- పాలకొల్లులో 490 మందికి తుఫాన్ సాయం



పాలకొల్లు(చైతన్యరథం): రాష్ట్రాన్ని దోపిడీ, లూటీ చేసేందుకు వైసీపీ నాయకులు కల్లబొల్లి మాటలు, అబద్ధాలతో మభ్యపెట్టేం దుకు వస్తున్నారని.. వారి మాటలు నమ్మితే రాష్ట్ర భవిష్యత్‌తో పాటు మన భవిష్యత్తు అధోగతేనని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పట్టణ వీవర్స్ కాలనీలో శనివారం సాయంత్రం 490 మంది చేనేత కుటుంబా లకు 50 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తుఫాన్ సాయం అడగకపోయినా ప్రజల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దఎత్తున సహాయం అందిస్తున్నారు. 2019లో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ఐదేళ్లు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసి 14.50 లక్షల కోట్లు అప్పు చేసి ప్రతి ఒక్కరి నెత్తిపై 2.40 లక్షలు చొప్పున అప్పు మోపాడు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు ప్రజల మీద భారం పడకుండా ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూ, మరో పక్క అభివృద్ధి సంక్షేమాన్ని అందిస్తు న్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ భవనం, గౌడ శెట్టిబలిజ కళ్యాణ మండపం, ఎన్టీఆర్ కళాక్షేత్రం, హిందూ స్మశాన వాటిక, అబ్దుల్ కలాం పార్క్, నారా చంద్రబాబు నాయుడు ఉద్యానవనం వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేపడితే గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో అభివృద్ధి మాట అటుంచి విధ్వంసానికి పాల్ప డ్డారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు 50 పడకల ప్రభుత్వాసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచి ఆసుపత్రి భవ నానికి రూ.12.60 కోట్లు నిధులను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో పూర్తి చేయకపోగా జరిగిన కొద్దిపాటి పనులు నాసిరకంగా చేసి వదిలేశారు.

నేడు మళ్లీ కార్పొరేట్ తరహా ఆసుపత్రిని నిర్మాణం చేస్తూ త్వరలోనే వైద్యసేవలు ప్రారంభించేలా దృష్టి సాధించామ న్నారు. పనిచేసే ప్రభుత్వం, పనిచేయని పనికిమాలిన ప్రభుత్వం ఏదో గ్రహించి మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు వై.దుర్గకిషోర్, కూటమి నాయకులు పెచ్చెటి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ది, తుల రామలింగేశ్వరరావు, కొల్లి కొండప్రసాద్, వట్టం గణేష్, నూలి సత్యనారాయణ, మహమ్మద్ జానీ, రాంబాబు, శాగా రాంబాబు, పొట్నూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన పట్ల రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన 9 మంది భక్తుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.**



# పేదల జీవితాలకు కూటమి ప్రభుత్వం భరోసా

- ఐదేళ్ల పాలనలో దగా చేసిన జగన్‌రెడ్డి
- కూటమి ప్రభుత్వం రాగానే పెన్షన్ రూ.4000కు పెంపు
- మచిలీపట్నంలో పెన్షన్ల పంపిణీలో మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా .. ప్రతి నెలా ఒకటో తేదీనే ఇళ్ల వద్దనే పెన్షన్ల పంపిణీ కూటమి ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో మంత్రి కొల్లు రవీంద్ర శనివారం పర్యటించారు. ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావుతో పెద్దపట్నం పంచాయతీలోని పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 60 సంవత్సరాలు దాటిన వారికి ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు అందించాలని అధికారులను ఆదేశించారు. మొంథా తుపాను కారణంగా ఇంటి గోడ కూలిపోయిందని ఓ వృద్ధురాలు చెప్పగా తక్షణమే నిర్మించాలని అధికారులకు సూచించారు.

అనంతరం కానూరు గ్రామంలో పర్యటించి గ్రామంలో అభివృద్ధిని పరిశీలించారు. గ్రామ అభివృద్ధి కోసం ఒక కమిటీ ఏర్పాటు చేసి సమస్యలను తక్షణమే పరిష్కరించుకోవాలని సూచించారు. మొంథా తుపాను బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన నిత్యావసర సరుకుల్ని పంపిణీ చేశారు. మత్స్యకారులకు 50 కిలోల బియ్యం, వంట నూనె, కందిపప్పు సహా పలు నిత్యావసర వస్తువులు అందించారు. వర్షం ధాటికి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. తుపాను కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఉదారంగా ఆర్థిక సాయం అందిస్తామని, ప్రతి రైతుకు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటానని భరోసా ఇచ్చారు. మొంథా తుపానుతో రాష్ట్రంలో రూ.5 వేల కోట్లకు పైబడి నష్టం జరిగిందన్నారు. రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. పంట నష్టం అంచనా వేసే సమయంలో అధికారులు ఉదారంగా వ్యవహరించాలని సూచించారు. నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తామని మంత్రి రవీంద్ర భరోసా ఇచ్చారు.

### దేశంలోనే అత్యధికంగా పెన్షన్లు

దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో సుమారు 64 లక్షల మందికి ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్ల మంజూరు చేస్తున్నాం. మచిలీపట్నం అర్బన్‌లో 18,297, రూరల్‌లో 11,749 మందికి పెన్షన్లు అందిస్తున్నాం. చరిత్రలో తొలిసారిగా అన్న నందమూరి తారక రామారావు రూ.30తో పేదలకు పెన్షన్లు ప్రకటించారు. తర్వాత దాన్ని చంద్రబాబు రూ.75 చేశారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు మొక్కుబడి పెంపుతో నిర్లక్ష్యం చేస్తే.. 2014-19 మధ్య చంద్రబాబు రూ.200 నుండి రూ.2000 చేశారు. అధికారంలోకి రాగానే రూ.3000 చేస్తానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి ఐదేళ్లు ప్రజల్ని మభ్యబెట్టి ఏటా పెంపు పేరుతో దగా చేశాడు. కూటమి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే ఒకేసారి రూ.4000కు పెంచాం. ఏప్రిల్ నెల నుండే పెంచిన పెన్షన్లు అందించాం. ఏటా రూ.35 వేల కోట్లను పెన్షన్ దారులకు పంపిణీ చేస్తున్నాం. దేశంలో ఎక్కడా ఈ స్థాయిలో పెన్షన్లు అందించిన దాఖలాలు లేవు. ఎన్ని కష్టాలు, ఇబ్బందులు ఉన్నా.. ఒకటో తేదీనే పెన్షన్లు అందించడం కూటమి ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

### ప్రజల ఆకాంక్షల మేరకు..

తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ.. రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన జగన్ రెడ్డికి గత ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. పేదల కోసం పని చేసే అవకాశం కూటమి ప్రభుత్వానికి ఇచ్చారు. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ కూడా పేదలకు ప్రతి నెలా రూ.4000 పెన్షన్ ఇంటి వద్దకే అందించడం గొప్పవిషయం. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నామని కొనకళ్ల నారాయణరావు పేర్కొన్నారు.

కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, నాయకులు లంకె నారాయణ ప్రసాద్, మీనవల్లి నాగేశ్వరరావు, గడిదేశి రవి, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# పులివెందుల పులకేశి అబద్ధాల పుట్ట

- తుఫాన్ ప్రాణ నష్టం నివారిస్తే విమర్శలా
- రైతులను దగా చేసిన చరిత్ర జగన్‌రెడ్డిదే
- బీమా ప్రీమియం కట్టకుండా మోసగించారు
- సాగునీటి ప్రాజెక్టులకు చేసిందీ శూన్యం
- వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి



మంగళగిరి(చైతన్యరథం): మొంథా తుపాను పేరుతో ప్రభు త్వంపై జగన్ చేస్తున్న విమర్శలపై ఏపీ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఘాటుగా స్పందించారు. ఆయన ఇంగితజ్ఞానం లేకుండా పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల జగన్ పాలనలో రైతులు ఎంత ఇబ్బంది పడ్డారో అందరికీ తెలిసిందే. అప్పులు, నిరాశలు, పంట నష్టాలు ఇవన్నీ రైతులు అనుభవించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం తుఫాన్ ముందే చర్యలు తీసుకుని ప్రాణ నష్టం తగ్గించింది. దానిని కూడా విమర్శించడం విడ్డూరం. ప్రజల కళ్లముందు జరిగిన వాస్తవాలను మర్చిపోయి, కూటమిపై నిందలు వేయడం ఆయన అలవాటుగా మారింది అని ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వరదలు, తుఫాన్‌లు వచ్చినప్పుడు ఆ ప్రాంత ప్రజలకు కనీసం ముఖం చూపించని చరిత్ర ఆయనది. వరదలు వచ్చిన నెల తర్వాత కూడా రెడ్ కార్పె ట్, స్టేజీలు, ఇనుప బారికేడ్లు, వేలాది మంది పోలీసుల రక్షణతో వెళ్లి, రైతాంగాన్ని 200 మీటర్ల దూరం నుంచి మాట్లాడిన వైనాన్ని ప్రజలు చూశారని గుర్తు చేశారు. వరదల్లో వైసీపీ నాయకులు కనీసం తినడానికి కూడా సాయం అందించకపోతే టీడీపీ ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆహార ధాన్యాలు, నిత్యావసర వస్తువులు అందించి ధైర్యం చెప్పింది. "నా పాలనలో 16 మంది మాత్రమే చనిపోయా రు, కంట్రోల్ చేశాను" అని జగన్‌రెడ్డి అబద్ధాలు చెబుతున్నారు. ఆయన పాలనలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిన పింఛా నది వరదల్లో 42 మంది గల్లంతయ్యారని ప్రభుత్వ రికార్డులే చెబుతు న్నాయి. వేలాది పశుసంపద, వేలాది ఎకరాల పొలాలు నష్ట పోయినా పట్టించుకోకుండా నెలరోజుల తర్వాత వెళ్లారని, ఆ సమయంలో కూడా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలోనే ఆ కుటుంబాలను ఆదుకుంది రాష్ట్ర ప్రజానీకానికి తెలుసన్నారు.

### రైతును దగా చేసిన జగన్

జగన్ పాలనలో విత్తనం నుంచి విక్రయం వరకు రైతును అడు గడుగునా దగా చేసిన చరిత్ర. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించా ల్సింది పోయి దిగజార్చారు. జీవీఏను కూడా 10.64 శాతం పడిపోయేలా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2024-25లో 15.41 శాతం వృద్ధి రేటుతో రూ.5,17,482 కోట్లతో జీవీఏను సాధించిందని, 2025-26కి 16.74% వృద్ధి లక్ష్యంగా పెట్టుకోవడం వ్యవసాయంపై తమ నిబద్ధతకు నిదర్శన మని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వం మూడు విడతల్లో రూ. 1.5 లక్షల రుణమాఫీ కోసం జీవో విడుదల చేసి రూ. 90 వేలు రద్దు చేసిన తర్వాత జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే రూ. 8,094 కోట్ల జీవోను నిర్దాక్షిణ్యంగా రద్దు చేసి రైతులపై భారం మోపారన్నారు. యంత్ర పరికరాలు, మైక్రో ఇరిగేషన్, పొలాలకు భూసార పరీక్షలు, ఉచితంగా అందించే మైక్రో న్యూట్రియెంట్లు వంటి అన్ని సబ్సిడీలను రద్దు చేసి రైతులకు రావాల్సిన సహకా రాన్ని ఎగ్గొట్టారని తెలిపారు. టీడీపీ పాలనలో వరద నష్టం వస్తే వరి పంటకు హెక్టారుకు రూ.20 వేలు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తే జగన్ ప్రభుత్వం దాన్ని రూ.15 వేలకు తగ్గించి ధరలు పెరుగు తున్న సమయంలో ధరలు తగ్గించి రైతులను దగా చేసిందని తెలి పారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ప్రకృతి వైపరీత్యాల్లో నష్టం వస్తే హెక్టార్‌కు రూ.25,000 ఇన్ పుట్ సబ్సిడీ పెంచింది. ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం, మిగిలిన వారికి 50 శాతం సబ్సి డీతో మైక్రో ఇరిగేషన్ అందించి పంట ఉత్పత్తిని పెంచే కార్యక్ర మం జరిగింది. భూసార పరీక్షలను మళ్లీ ప్రారంభించి భూసార పరీక్ష కార్డులు అందజేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలతో చర్చలు జరిపి రసాయ నాల అవశేషాలను తగ్గించి ప్రపంచ మార్కెట్ లక్ష్యం మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఉత్పత్తులను పండించేలా ప్రోత్సహిస్తున్నారని తెలి పారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతుల దగ్గరకు వెళ్లి ధైర్యం చెప్పి ప్రభుత్వాన్ని సాయం చేయమని డిమాండ్ చేసిన ఘనత టీడీపీదిని పేర్కొన్నారు. 2023 మేలో మిచాంగ్ తుఫాన్ వచ్చిన ప్పుడు జగన్‌రెడ్డి అసమర్థత వల్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక తడిచిన ధాన్యం మొలకెత్తితే చంద్రబాబు మూడు రోజులు ఆ ప్రాంతాల్లో పర్యటించి రైతులకు ధైర్యం చెప్పారని వివరించారు. ఇప్పుడు మొంథా తుపాను వల్ల వరద ప్రాభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు అంతా కాలువ గట్లు, పంట పొలాల్లో ఉండి రైతుల, ప్రజానీకానికి భరోసా కల్పిస్తుందని తెలిపారు.

### నాడు సాగునీటి ప్రాజెక్టులకు ఏమి చేశారు?

జగన్ ఐదేళ్ల పాలనా కాలంలో (2019-24) మొత్తం రూ. 12 లక్షల కోట్ల బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించిన మొత్తం, ఖర్చు చేసిన మొత్తం చాలా తక్కువగా ఉంది. ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల కోసమే రూ.22 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. రాయలసీమ ప్రాజెక్టులకు కేవలం రూ.2,100 కోట్లు, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు కేవలం రూ.650 కోట్లు మాత్రమే అందా యి. ఇది సాగునీటిని నిర్లక్ష్యం చేసిన తీరు స్పష్టంగా కనిపిస్తోం దన్నారు. కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్ల కాలానికి సాగునీటి ప్రాజెక్టుల కోసం ఏకంగా రూ.35 వేల కోట్లు కేటాయించారు. ఈ కేటాయింపుల్లో రాయలసీమ ప్రాంత ప్రాజెక్టుల కోసం రూ. 6,613 కోట్లు, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల కోసం రూ.1,176 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించుకున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఖర్చుతో పోలిస్తే అనేక రెట్లు అధికంగా ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టుకు 2014-19 ఐదేళ్ల కాలంలో (మొత్తం బడ్జెట్ రూ.7 లక్షల కోట్లు) సాగునీటి ప్రాజెక్టులపై రూ.72 వేల కోట్లు ఖర్చు చేశారు. ఈ కాలంలోనే పోలవరం పనులను వేగవంతం చేశారు. 2019-24 వైసీపీ హయాంలో పోలవరం ప్రాజెక్టు పనులు కేవలం 3.4 శాతం మాత్రమే పూర్తయ్యాయి. ప్రాజెక్టు నిర్మాణంలో ఆలస్యం, నిధుల కొరత కారణంగా అభివృద్ధి మందగించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రాధాన్యత ఇవ్వాలని పోలవరం పనులపై దృష్టి సారించి మొత్తం ప్రాజెక్టు పనులు 86 శాతం పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటోంది. ఇది పోల వరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది.

### బీమా ప్రీమియం చెల్లించకుండా మోసం

జగన్ తాను అధికారంలో ఉన్నప్పుడు రూ.6, 7 వేల కోట్లు ఇన్సూరెన్స్ ఇచ్చానని చెప్పడం అబద్ధమని, రైతు తరపున మూడేళ్ల ప్రీమియం చెల్లిస్తానని చెప్పి ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని కేంద్ర మంత్రే చెప్పారని తెలిపారు. నష్టపోయిన రైతులకు సాయం చేయకుండా చెరువులు, కుంటలు, వాగుల సర్వే నంబర్లలో అక్రమంగా తోటలను నమోదు చేయించుకోని జగన్మోహన్ రెడ్డి ముఠా ఇన్సూరెన్స్ డబ్బులను తన ఖాతాలో వేసుకున్నారు. అనుచరులకు, ముఠాకు దోచిపెట్టారని తీవ్ర ఆరోపణ చేశారు. జగన్‌రెడ్డి పద్ధతి ప్రకారం ఒక అబద్ధాన్ని పదిసార్లు చెప్పడం, దాన్ని నిజమని నమ్మించడం అని ఆయన జీవిత ప్రయాణం మొత్తం అబద్ధాలతోనే సాగిందన్నారు. జగన్‌రెడ్డి ఇప్పటికైనా తీరు మార్చుకుని రైతులకు చేసిన తప్పు లను, ద్రోహాలను గుర్తు చేసుకుని ఇప్పుడు చేతనైతే రైతాంగానికి అదనంగా మేలు చేసే సూచనలు ఇవ్వాలని హితవుపలికారు. ఇచ్చే సలహాలు మంచివైతే వాటిని అమలు చేయడానికి ప్రస్తుత ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ప్రజలను, ముఖ్యం గా రైతులను గందరగోళ పరిస్థితిలోకి నెట్టే అబద్ధాల ప్రచారాన్ని ఆపేయాలని హితవుపలికారు.





# పండగలా పెన్షన్ల పంపిణీ

## కార్యక్రమాల్లో లో పాల్గొన్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అతిథి గజపతిరాజు

విజయనగరం, (చైతన్యరథం): పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు శనివారం ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలంలోని దేరశాం గ్రామంలో మండల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లంక శ్యామలరావు, జనరల్ సెక్రెటరీ కనకారావు,సీనియర్ నాయకులు జగన్నాథం,ఎంపీటీసీ వంశీ,పిఎసిఎస్ డైరెక్టర్ రవీంద్ర,బిజెపి మండల అధ్యక్షుడు ఆనంత్, సాయి దీపు నాయిడు, దుమ్ము అశోకు, రెడ్డి కోటి, నడుపూరు శ్రీను, కెల్ల హేమంత్, మాత అప్పారావు, అమర్ లక్షణ పాల్గొన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు గారు ఈరోజు విజయనగరం మండలం సుంకరిపేట గ్రామంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. తదుపరి విజయనగరం పట్టణం 30వ డివిజన్ (ధర్మపురి) లో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్ పర్సన్ పాలవలస యశస్వి పాల్గొన్నారు.





# టీడీపీ సభ్యత్వం.. వీడని కుటుంబ బంధం

## బాధిత కుటుంబానికి రూ.5లక్షల చెక్కును అందించిన ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



ఎచ్చెర్ల, (చైతన్యరథం): దేశంలోనే మొదటిసారిగా కార్యకర్తల సంక్షేమం కోసం సంక్షేమ విభాగాన్ని ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు. ఎచ్చెర్ల మండలం తోటపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త దుర్గాసి ఈశ్వరరావు గారు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయాన్నీ గ్రామ నాయకులు గురు జగదీష్ ఎంపీ గారి దృష్టికి తీసికెళ్లడం జరిగింది. ఎంపీ గారు వెంటనే పార్టీ కార్యాలయం దృష్టికి తీసుకువెళ్ళారు. పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా మంజూరైన రూ.5 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనకు మెచ్చి మంత్రి నారా లోకేష్ సారథ్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కోటి మందికి పైగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కేవలం ఒక వంద రూపాయలుతో సభ్యత్వాన్ని పొందారన్నారు. ఒకేసారి కోటి మందికి బీమా క్లెయిమ్ చేసిన ఘనత జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌దని అన్నారు. కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ఎల్లప్పుడూ పెద్ద పీట వేస్తుందని, ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్య, వైద్యం, ఉపాధి తదితర సంస్కరణలు చేపడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం వల్ల బాధిత కుటుంబానికి పార్టీ అండగా నిలబడిందని అన్నారు. కార్యకర్తలు ఏదైనా ప్రమాదంలో మరణించినప్పుడు ఆదుకోవడానికి సభ్యత్వ నమోదు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బెందు మల్లేశ్వరరావు, డీసీఎంఎస్ చైర్మెన్ అవినాష్, సీనియర్ నాయకులు గాలి వెంకట్ రెడ్డి,బళ్లాడ అరుణ రెడ్డి,మెండ రాజారావు, గురు జగదీష్,భాస్కరరావు, పప్పల వెంకటరమణ, సత్యారావు టీడీపీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులందరికీ న్యాయం జరుగుతుంది

## దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, (చైతన్యరథం): కురిచేడు మండలం, దేకనకొండ గ్రామంలో దర్శి టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శనివారం తుఫాన్ తాకిడికి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే వరి, పత్తి నష్టపరిహారంగా ఎకరాలు 25వేల రూపాయలు ప్రకటించిందన్నారుఅ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు రైతుల కష్టాలు తెలుసని ఆమె స్పష్టం చేశారు. ఇప్పటికే వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు జరిగిన నష్టాలపై పంట పొలాలను పరిశీలించి నివేదికలు తయారు చేస్తున్నారన్నారు. నష్ట పోయిన ప్రతి రైతు ను ఆదుకోవడం జరుగుతుందని ఆమె వివరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులను తాడేపల్లి ప్యాలెస్ కి పిలిచి సెట్టింగులు వేయించి, రెడ్ కార్పెట్ వేసుకుని ఫోటోలు దిగారని ఎద్దేవా చేశారు. కానీ తుపాను లెక్కచేయకుండా తుఫాను చేదించి 75 ఏళ్ల ఉన్న మన ప్రజానాయకుడు ప్రజల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇప్పటికే పంట పొలాలను పరిశీలించారన్నారు. రైతుల బాధను విన్నారన్నారు. నష్టపరిహారాన్ని ప్రకటించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా పొలాలకు వెళ్లి జరిగిన నష్టాన్ని పరిశీలించారన్నారు. రైతులకు భరోసాన్ని ఇచ్చారన్నారు. ఎలాంటి ప్రాణా నష్టం లేకుండా కంటిమీద కునుకు లేకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ విద్యశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు సచివాలయంలోనే ఉండి తుఫాన్ వంటి విపత్తును ఎదుర్కోగలిగారన్నారు. అదే స్ఫూర్తితో దర్శి నియోజకవర్గంలో కూడా ప్రజల అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందించడం, ఇలాంటి విపత్తులు, పంటల నష్టాలను అంచనాలు వేసి రైతుని ఆదుకోవడం, బాధ్యత తీసుకొని అధికారులతో సమన్వయ పరిచి ప్రభుత్వానికి నివేదిక అందించి ప్రతి రైతును ఆదుకుంటానని డాక్టర్ లక్ష్మీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాఖ ఏవో బాలాజీ నాయక్, మండల మండల పార్టీ అధ్యక్షులు పిడతల నెమిలయ్య, దేకనకొండ గ్రామ టీడీపీ నాయకులు, మండలం లోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు కూటమి శ్రేణులు ఉన్నారు.

# బలహీనవర్గాల వెన్నూ, దన్నూ టీడీపీ

## పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ, (చైతన్యరథం): రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమానంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకువెళు తున్నారు. దేశంలోనే అత్యధికంగా 'ఎన్టీఆర్ భరోసా పింఛన్ కింద రూ.4వేల నుంచి రూ 15 వేల వరకు పింఛన్లు సీఎం చంద్రబాబు పెంపుదల చేశాడని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. నందిగామ నియోజకవర్గంలో నందిగామ రూరల్ మండలంలోని పల్లగిరి గ్రామంలో శనివారం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ పర్యటించారు. కూటమినేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పెన్షన్ దారుని ఆప్యాయంగా పలకరించి, ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న సేవలపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, నిరుపేదలు ఇలా అందరికీ ప్రభుత్వం అందిస్తున్న సహాయంలో ఎమైనా ఇబ్బందులు వున్నాయంటూ వారిని అడిగితెలుసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా వుంటుందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రజల పట్ల సేవాభావంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తాము ఎల్లప్పుడూ ముందు వుంటామన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులోనే వుంటామని తెలిపారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య రు మాట్లాడుతూ "సమాజంలోని ప్రతి బలహీన వర్గానికి ప్రభుత్వం అండగా ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో ప్రతి పెన్షన్ దారుడికి పెన్షన్ అందడం ద్వారా వారిలో భరోసా పెరుగుతోంది. ప్రజల సంక్షేమమే మా కూటమి ప్రభుత్వ ధ్యేయం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణ కుమారి, కంచి చర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు , నందిగామ మండల పార్టీ ప్రెసిడెంట్ వీరంకి వీరస్వామి, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ ఏల్చూరి రాము, నియోజకవర్గ పరిశీలకుడు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్ , కనకదుర్గమ్మ గుడి టెంపుల్ పాలకవర్గ సభ్యురాలు మన్నే కళావతి, ఆర్డీవో బాలకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరీముల్లా, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి యాదవ్‌లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాశీబుగ్గల్లో జరిగిన తొక్కిసలాటలో గాయపడిన వారిని పరామర్శిస్తున్న శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

# భవన నిర్మాణ కార్మికుల పథకాల పునరుద్ధరణకు కృషి

## టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ హామీ



జగ్గంపేట, (చైతన్యరథం): స్థానిక గోకవరం రోడ్డులోని కాపు కల్యాణ మండపంలో ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కాకినాడ జిల్లా రెండవ మహాసభలను శ్రీ వినాయక రావులమ్మ తల్లి తాపీ మేస్త్రీల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు బోరా సత్తిబాబు జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషాబాబ్జి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. శ్రీ వినాయక రావులమ్మ తల్లి సంఘం అధ్యక్షులు కొలిసెత్తిబాబు మహాసభ అధ్యక్ష వర్గాన్ని ఆహ్వానించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ మహాసభల ప్రాంగణాన్ని సందర్శించి కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటుందని, మీ డిమాండ్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని తెలియజేశారు. అనంతరం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరావు గత మూడు ఏళ్లలో జరిగిన కార్యక్రమాల వివరాలను మహాసభ ప్రతినిధుల ముందు ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మహాసభ జయప్రదానికి హాలు, భోజనాలు ఏర్పాటు చేసిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సహకరించిన జగ్గంపేట ప్రజానీకానికి, నాయకులకు, వ్యాపారస్తులకు శ్రీ రావులమ్మ తల్లి తాపీ మేస్త్రీల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నవంబర్ 20వ తేదీన కాకినాడ కలెక్టరేట్ వద్ద భారీ జన సమీకరణతో ధర్నా నిర్వహించాలని పాల్గొన్న కార్మిక సంఘాల నాయకత్వానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముకుంద దుర్గారావు, గంగుమళ్ల శ్రీను, కడితి గణపతి, కంది సతీష్, కర్రీ బాబురావు, దంటవీరబాబు, కొల్లి సత్తిబాబు, కేంగం శ్రీను, కేంగం దుర్గాప్రసాద్, కేంగం రాజు, కంది బాబి అధిక సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



# పొద్దుపొడవకముందే పెన్షన్ల పంపిణీ

## రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి

విజయవాడ, (చైతన్యరథం): ప్రతి నెలా ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లు ప్రతి నెలా ఒకటవ తేదీనే పొద్దుపొడవకముందే లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందిస్తున్నామని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి పేర్కొన్నారు. శనివారం తోట్లవల్లూరులో గురుమూర్తి అధికారులు, సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లబ్దిదారులు పింఛన్ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కొంత మొత్తాన్ని దాచుకుంటే భవిష్యత్ అవసరాలకు ఆసరాగా ఉంటుందని సూచించారు. లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నేరుగా వారి ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు అందజేస్తున్నామని, ఎటువంటి అవినీతికి తావు లేకుండా పెన్షన్ సొమ్మును లబ్దిదారుల చేతుల్లో పెడుతున్నామని, ఇది ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఘనత అని గురుమూర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొరిపర్తి గోపయ్య, వల్లూరు రాంబాబు, వీరంకి క్రిష్ణా, ఇర్ఫాన్, కఠారి శంకర్, కొల్లా సాంబశివరావు, తోట సాయి, తోట రామకృష్ణ, మహమ్మద్ దౌలా, వల్లూరు అశోక్, శ్రీను, బొడ్డు నితీష్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తాం

## వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన కటకంశెట్టి వెంకట ప్రభాకర్



కరప, (చైతన్యరథం): మొంథా తుఫాన్ కారణంగా కరప మండల పరిధిలోని అరట్లకట్ట, గొడ్డటిపాలెం, జెడ్. భావవరం, కొరిపల్లె గ్రామాల్లో విస్తృత స్థాయిలో దెబ్బతిన్న వరి పంటల ప్రభావిత ప్రాంతాల్లో కాకినాడ రూరల్ నియోజకవర్గం టీడీపీ కో ఆర్డినేటర్ కటకం శెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) పర్యటించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతులకు అండగా ఉండే ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం రైతులు చాలా కష్టపడి క్రమించి పండించిన పంట తుఫాను కారణంగా నేలకొరిగి వరిపంట మొలకెత్తడం వల్ల రైతు పూర్తిగా నష్టాన్ని చవిచూడం చాలా బాధాకరమన్నారు. రైతుకు జరిగిన నష్టంపై సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి అచ్చెన్నాయుడుల దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. రైతును అన్ని విధాలుగా ప్రభుత్వం. అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, జనసేన నాయకులు బొత్సల సతీష్, మార్కండేయులు, ఎర్రమట్టి శ్రీనివాస్, ముత్యాలరావు, కురుకూరి గోపాలకృష్ణ, కందెల్ల వీరబాబు, నవరపు సత్తిబాబు, గుబ్బల భాస్కరరావు, పసల శ్రీను, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేకువ జామునే ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

నెల్లూరు, (చైతన్యరథం): రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం వేకువజామునే ప్రారంభమయింది. ఉదయం 7 గంటలకు సుబ్బారావు, గణేష్ కుమార్ లు స్వయంగా ప్రజల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేస్తూ పెద్దల ముఖాల్లో ఆనందం నింపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మదనం భేటీ మునిశేఖర్,ప్రధాన కార్యదర్శి కల్యాకుంట భాస్కర్, సచివాలయ అడ్మిన్ సుమన్, వీఆర్వో చాణిక్య, ప్రశాంతి, అమర మహాలక్ష్మి, ప్రసాద్, మహిళా లీడర్ పూజారి అభిసారిక, యూనిట్ ఇంచార్జ్ అద్దంకి చంద్రశేఖర్, కంచి కృష్ణ, నీలకంఠం మునికృష్ణ, మహాభాష, సునీల్ సింగ్ గౌడ్, పట్నం కవిత, కొత్తూరు శ్వేత, దువ్వూరు నరేంద్ర, సురేందర్ సింగ్, గణేశంసునీత, సచివాలయం సెక్రటరీలు, ఏఎన్ఎం చాముండేశ్వరి, రమ్య లత, మోసెస్, కబీర్ పాల్గొన్నారు.



# టీడీపీతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం

## తుని ఎమ్మెల్యే యనమల దివ్య వెల్లడి



తుని, (చైతన్యరథం): ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నా నిరుపేదల ఆర్థిక అవసరాలు తీర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిర్విఘ్నంగా కొనసాగిస్తుందని ప్రభుత్వ విప్ యనమల దివ్య అన్నారు. కోటనందూరు పర్యటనలో భాగంగా ఇవాళ టీజేనగరం వచ్చిన యనమల దివ్య కు కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు అనంతరం సీనియర్ నేతలు యనమల రాజేష్ చింతంనీడి అబ్బాయి మండల సీనియర్ నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్ళిన యనమల దివ్య ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు అందజేసారు ఈసందర్భంగా ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ ఓవైపు సంక్షేమ పథకాలను అమలు పరుస్తూనే మరో వైపు సమాంతరంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. పేదఆర్థిక స్వావలంబనే కూటమి ప్రధాన అజెండా అని యనమల దివ్య పేర్కొన్నారు.అనంతరం ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన బొద్దవరం గ్రామానికి చెందిన సుర్ల రాజబాబు కుటుంబానికి ఎమ్మెల్యే రిలక్షల భీమా చెక్కును అందజేసారు ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు గాడి రాజబాబు, అంకంరెడ్డి రమేష్,పెనుమచ్చ నాగేశ్వరరావు,పోతల సూరిబాబు గొర్లె అచ్చియ్యనాయుడు,పెంటకోట భాస్కర సత్యనారాయణ, దంతులూరి చిరంజీవి రాజు,బంటుపల్లి వెంకటేశ్వర రావు రుత్తల శ్రీనివాస్ , సామినీడి కృష్ణార్జున , సుర్ల అప్పలనాయుడు,సుర్ల రాంబాబు ,సుర్ల సావిత్రి,సుర్ల నాని,సుర్ల నాగేశ్వరరావు వాసం నాగేశ్వరరావు, షేక్ నవాబ్ జానీ,బోడపాటి సత్యనారాయణ,పంపనబోయిన శివన్నారాయణ,ఎల్ ఎస్ ఎన్ మూర్తి, గాది రాము, గెడ్డం కొండయ్య నాయుడు బయలపూడి శ్రీరామ్మూర్తి, మిరియాల సత్యనారాయణ,పంపనబోయిన గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమల్లో కూటమి ప్రభుత్వం

## జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు, (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం పాడేరు పంచాయతీ ముల్లుమెట్ట గ్రామంలో రాష్ట్ర జీ సీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఆయన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేశారు. గ్రామస్తులతో మాట్లాడి గ్రామ సమస్యలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ ఎన్టీ రామారావు ఆవిష్కరించిన సంక్షేమ భావజాలాన్ని కొనసాగిస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం సంక్షేమ పథకాలను బలంగా అమలు చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం నిర్లక్ష్యానికి గురయ్యాయని, కూటమి ప్రభుత్వమే అభివృద్ధి, సంక్షేమాలను సమతుల్యంగా అమలు చేస్తోందని అన్నారు. త్వరలో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడతుందని తెలిపారు. ప్రతి కుటుంబ ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు, ఎంపీటీసీ గుడెపు ఉషారాణి, క్లస్టర్ ఇంచార్జీ రమేష్ నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు భవాని రాము, దారేల సర్పంచ్ పాండు రంగ స్వామి వైస్ సర్పంచ్ బూరెడ్డి రాము కొణతాల ప్రశాంత్ ఈటీపిఆర్డి రమేష్ అచ్చి బాబు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యానాది కుటుంబాలను దత్తత తీసుకున్న మంత్రి రవీంద్ర

## కొల్లు ఫౌండేషన్ ద్వారా వారి బాగోగులు చూసుకుంటానని భరోసా



మచిలీపట్నం, (చైతన్యరథం): చిన్న చిన్న గుడిసెలు ...ఆ గుడిసెల్లో చిన్నలు పెద్దలు నివాసం... సరైన తిండి బట్టాలేక సతమతం.... వారి స్థితిని చూసిన మంత్రి కొల్లు రవీంద్ర చలించిపోయారు. కృష్ణాజిల్లా బందరు రూరల్ మండలం కే పెదపట్నంకు చెందిన యానాది కుటుంబాలకు శనివారం ఉదయం రాష్ట్ర ఎక్సైజ్ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యానాదుల స్థితిగతులను ఆయన ఆరా తీశారు వారు చేస్తున్న పనులు, పిల్లల చదువులు, వగైరా అంశాలను అడిగి తెలుసుకున్నారు. వారందయా తమకు రేషన్ కార్డులు లేవని కనీసం ఆధార్ కార్డులు లేవని మంత్రికి తెలియచెప్పారు. దీనిపై స్పందించిన మంత్రి రవీంద్ర వెంటనే తాసిల్దార్‌తో మాట్లాడి వారికి రేషన్ కార్డులు ఆధార్ కార్డులు తక్షణం అందించాలని ఆదేశించారు అలాగే ప్రభుత్వ పథకం కింద వీరందరికీ ఇళ్ళ నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు ఈ పదిమంది యానాదుల కుటుంబాలను తమ కొల్లు ఫౌండేషన్ ద్వారా దత్తత తీసుకున్నట్టు ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర తెలిపారు.

వీరందరికీ చదువు తదితర అవసరాలు తీర్చేందుకు కొల్లు ఫౌండేషన్ కృషి చేస్తుందని చెప్పారు. అలాగే పి4 పథకం ద్వారా ఈ కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చొరవ చూపుతానన్నారు. తమను అక్కున చేర్చుకున్న మంత్రి కొల్లు రవీంద్ర దాతృత్వం పట్ల యానాది కుటుంబాలు కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు, లంకె నారాయణ ప్రసాద్, మీనవల్లి నాగేశ్వరరావు, గడిదేశి రవి, అధికారులు ఇతర నాయకులు పాల్గొన్నారు.



# మునిసిపాలిటీకి మహర్దశ

## రూ. 57 లక్షలతో కొత్త వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు

నరసరావుపేట, (చైతన్యరథం): నరసరావుపేట మున్సిపల్ గెస్ట్ హౌస్‌లో శనివారం మునిసిపాలిటీకి సంబంధించి రూ. 57 లక్షల మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నుంచి కొనుగోలు చేసిన నూతన వాహనాల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు హాజరై, మున్సిపల్ అభివృద్ధికి మరో మైలురాయిని నిర్మించారు. కార్యక్రమంలో ప్రారంభించిన వాహనాల్లో శానిటేషన్ ట్రాక్టర్, డోజర్ సెట్, ఈ వాహనాలు మున్సిపల్ పరిధిలో శుభ్రత, రోడ్డు రక్షణ, అభివృద్ధి పనులకు ఉపయోగపడతాయని డాక్టర్ అరవింద బాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, డిఈ, స్థానిక నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఎన్టీఆర్ సర్కిళ్ళ ఏర్పాటు

## ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కలిసి పటమట ఎన్టీఆర్ సర్కిల్ ఆధునీకరణ పనులు పరిశీలన



విజయవాడ, (చైతన్యరథం): భావితరాలకు స్ఫూర్తి అందించేలా ఎన్టీఆర్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఎన్టీఆర్ సర్కిళ్లను ఏర్పాటు చేస్తామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడించారు. విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని పటమట ఎన్టీఆర్ సర్కిల్ ఆధునీకరణ పనులను శనివారం ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పరిశీలించారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ పటమట ఎన్టీఆర్ సర్కిల్‌లో చేపట్టిన ఆధునీకరణ పనులను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి పరిశీలించామన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కొన్ని సూచనలు చేశారని, అందుకు అనుగుణంగా మార్పులు చేసి అతి త్వరలో ఎన్టీఆర్ సర్కిల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అలాగే పశ్చిమ నియోజకవర్గంలో ఎన్టీఆర్ సర్కిల్ ఏర్పాటు సన్నహాలు మొదలైనట్లు తెలిపారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ విజయవాడలో ఎన్టీఆర్ సర్కిల్ అంటే పటమట సెంటర్ మాత్రమే గుర్తుకు వస్తుందన్నారు. ఎన్టీఆర్ సర్కిల్‌తో పాటు ఎన్టీఆర్ విగ్రహానికి మరింత శోభ చేకూర్చేందుకు ఒక డిజైన్‌కు రూపకల్పన జరిగిందన్నారు. ఎటు నుంచి చూసినా ఎన్టీఆర్ విగ్రహం కనిపించే విధంగా ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు. ఈ ఆధునీకరణ పనులకు ఎంపీ కేశినేని శివనాథ్, కార్యకర్తలు ప్రజల అభిప్రాయాలను తీసుకుని తగిన విధంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్, రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, శాలివాహన కుమ్మరి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ మైలవరపు పీరుబాబు కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, దేవినేని అపర్ణ, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరీముల్లా, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి యాదవ్, టీడీపీ నాయకులు యెర్నేని వేదవ్యాస్, పడాల గంగాధర్, గద్దె రమేష్, గరికపాటి బద్రి, కొత్తపల్లి రమేష్ లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



హౌసింగ్ బోర్డు కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి యేదుపాటి రామయ్య, డివిజన్ అధ్యక్షులు పత్తి నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శి పచ్చవ మల్లికార్జున బూత్ ఇంచార్జీలు అలీ, శ్యామ్, ప్రసాద్, షాబుద్దిన్, మల్లేశ్వరి మైనార్టీ నాయకులు నాజీబ్ తదితరులు

# సంక్షేమానికి సీఎం చంద్రబాబు ప్రాధాన్యత

## ఎమ్మెల్యే బోడే ప్రసాద్ వెల్లడి

పెనమలూరు, (చైతన్యరథం): పెన్షన్ల పంపిణీలో భాగంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఇంటింటికీ వెల్ల పెన్షన్ పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ, గృహంలో నివసించే కుటుంబసభ్యుల మొత్తం వివరాలు, కుమారులు కుమార్తెలు తల్లిదండ్రుల పట్ల బాధ్యతల పట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులలో ఎక్కువ మంది, కూటమి ప్రభుత్వం ఇచ్చే పింఛను ద్వారానే తమ పోషణ జరుగుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు. సంతానంలో ఎక్కువ మంది దూర ప్రాంతాల్లో ఉండటం వల్ల పండుగల సమయంలో కూడా రావడం లేదని, ముఖ్యమంత్రి చంద్రబాబు మాకు పెద్ద దిక్కుగా సహాయపడుతున్నారని తెలిపారన్నారు. గడచిన ప్రభుత్వం గతంలో టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన 2000 రూపాయల పింఛను 3000 చేయడానికి ఐదు సంవత్సరాల పాటు సాగదీసినన వైకాపా ప్రభుత్వం పేద ప్రజల పట్ల వివక్ష చూపించారన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన వెంటనే వితంతు వృద్ధాప్య పింఛన్లు 4000కు, వికలాంగుల పింఛన్లు 6000,15000 పెంచిన ఘనత టీడీపీ కూటమి ప్రభుత్వానిదన్నారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న గృహాల కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఒక్కో గృహానికి 5000/-రూపాయల చొప్పున వ్యక్తిగత సహాయాన్ని మొత్తం 30,000/ నగదు, పునరావాస కేంద్రాల్లో ఉన్న పేదలకు నిత్యావసర సరుకులు అందచేశారు. ప్రభుత్వం ప్రకటించిన. తఫాన్ ప్రమాద సహాయం వ్యక్తికి 1000, కుటుంబానికి గరిష్ఠంగా 3000 నగదును లబ్ధిదారుల ఖాతాల్లో త్వరలోనే జమచేస్తామని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు.



# సంక్షేమ పథకాల అమల్లో దేశంలోనే ఏపీ నెంబర్‌వన్

గొల్లపూడి, (చైతన్యరథం): విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవినేని మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం వృద్ధాప్యంలో వారి అవసరాలు తీర్చి అండగా నిలబడుతోందన్నారు. వృద్ధాప్యంలో ఉన్న వారి ఆరోగ్యం రీత్యా వైద్యాధికారులు శ్రద్ధ తీసుకొని మందులు ఇప్పించి వారి ఖర్చు తగ్గించేలా చేయాలని పిలుపునిచ్చారు. 63లక్షల 50వేల మంది లబ్ధిదారులకు ప్రభుత్వ ఉద్యోగులతోనే 2700 కోట్ల పైగా పెన్షన్ నిధులు ఒకటవ తేదీన పొద్దున్నే కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్రాన్ని 10 లక్షల కోట్ల అప్పులు పాలు చేసి జగన్మోహన్ రెడ్డి వెళ్ళిపోయాడని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం, సమర్ధతతో ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టి జీతాలు ఒకటవ తేదీనే ఇస్తూ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 2 లక్షలమంది రైతుల కష్టాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారన్నారు. 5,244 కోట్లు నష్టం జరిగిందని సాయం చేయాలనే విజ్ఞప్తి చేశారన్నారు. రియల్ టైం గవర్నెన్స్‌తో ఇంత ఆధునిక పరిజ్ఞాన్ని అందుబాటులోకి తెచ్చిన రాష్ట్రం దేశంలోనే లేదన్నారు. అత్యంత వేగంగా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ప్రాథమిక నివేదికలను కేంద్రానికి కూటమి ప్రభుత్వం అందించిందన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో సొంత మీడియా, నాయకులను కూర్చోబెట్టి జగన్మోహన్ రెడ్డి అవాకులు చవాకులు పేలుతున్నాడున్నారు. విపత్తు సమయంలో ప్రజలకు ముఖ్యమంత్రి, మంత్రివర్గం సహా ప్రభుత్వ యంత్రాంగం మొత్తం అండగా నిలబడిందన్నారు.పోలవరం నిర్వాసితులకు పునరావాసం కింద వెయ్యి కోట్లు కూటమి ప్రభుత్వం ఇస్తోందన్నారు.



ఉరవకొండ మండలం అమిదాల గ్రామంలో "ఎన్టీఆర్ భరోసా " పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి పయ్యావుల కేశవ్



# బాధితుల కన్నీరు తుడిచిన మంత్రి నారాయణ

నెల్లూరు, (చైతన్యరథం): సంగం మండలం పెరమన జాతీయ రహదారిపై గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నెల్లూరులోని గుర్రాల మడుగు సంఘానికి చెందిన శేషం షరమ్మ, శేషం బాల వెంగయ్యలు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో మంత్రి నారాయణ ఆదేశాల మేరకు టీడీపీ నేతలు వెళ్లి వారిని పరామర్శించారు. సీఎం చంద్రబాబుతో మాట్లాడి మృతుల కుటుంబాలకు మంత్రి నారాయణ 5 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఈ నేపథ్యంలో మృతుల కుటుంబాలను మంత్రి నారాయణ పరామర్శించారు. వారి కన్నీరు తుడిచారూ. అధైర్య పడొద్దని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.. ప్రభుత్వం నుంచి ఇంకా ఏమైనా లబ్ది చేకూరేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కారును ఇసుక టిప్పర్ ఢీ కొట్టిన ఘటనలో గుర్రాల మడుగుకి చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ , డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి , స్థానిక టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు..



# నిరుపేదల ఇళ్లంటే అంత అలుసా

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

సర్వేపల్లి, (చైతన్యరథం): వరిగొండలో ఒక్క బేస్మెంట్ కూడా పనికిరాదని తేల్చిన ప్రత్యేక టీమ్ అమాయకులకు అన్యాయం జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి నిలదీశారు. కాంట్రాక్టర్ల గొంతు మీద కత్తి పెట్టి అయినా సరే...ప్రతి ఇంటిని తిరిగి నాణ్యతతో కట్టించాలన్నారు. లేదంటే జైల్లో వేయాలన్నారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నాబీసీలు అంటూ జగన్మోహన్ రెడ్డి వాళ్ల కొంప ముంచేశాడన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా తోటపల్లి గూడూరులోని కాలనీల్లో పర్యటించిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బీసీ, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో పర్యటించానన్నారు. ఎస్టీ కాలనీలో యాటగిరి కోనమ్మ ఇంటిని బేస్మెంట్ స్థాయిలోనే వదిలేయడం చూశానన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రూ.15 వేలతో తూతూ మంత్రంగా బేస్మెంట్ వేసి రూ.70 వేలు డ్రా చేసేసుకున్నారన్నారు. గిరిజన మహిళ అమాయకత్వాన్ని ఆసరగా చేసుకుని వైసీపీ నాయకుడు ఆ సొమ్ము తీసేసుకున్నాడన్నారు. బేస్మెంట్ స్థాయిలోనే ఈ విధంగా దోపిడీకి పాల్పడితే ఆ ఇళ్లలో గిరిజనులు నాలుగు కాలాలు ఎలా నివసించాలని ప్రశ్నించారు. ఒక్క కోనమ్మే కాదు...వేలాది మంది గిరిజనులు, దళితులు, నిరుపేదలను ఇలాగే మోసం చేసేశారన్నారు. టీడీపీ హయాంలో రూ.2.30 లక్షలుగా ఉన్న యూనిట్ కాస్ట్ ను జగన్మోహన్ రెడ్డి రూ.1.80 లక్షలకు తగ్గించారు. రూ.1.80 లక్షల్లో రూ.లక్ష వైసీపీ నాయకులు, కాంట్రాక్టర్లు తినేస్తే మిగిలిన డబ్బులతో కట్టిన ఇళ్లు ఎన్ని రోజులు ఉంటాయని ప్రశ్నించారు. గిరిజనులు, దళితులకు అన్యాయం జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారన్నారు. ఈ ఘటనలపై జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు ఫిర్యాదు చేయాలన్నారు. డబ్బు మెక్కేసిన వారి దగ్గర కక్కించి తిరిగి ఆ ఇళ్లను నాణ్యతతో కట్టించాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీసులు అందరూ కలిసి పేదలకు న్యాయం చేయాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణంలో ఇంత నిర్లక్ష్యమా...గిరిజనులు, దళితులు అంటే లెక్కలేదా కూటమి ప్రభుత్వం వచ్చాక చంద్రబాబు నాయుడు గిరిజనుల ఇళ్ల యూనిట్ విలువను రూ.75 వేలు పెంచి రూ.2.55 లక్షలు చేశారు దళితులు, బీసీల ఇళ్ల యూనిట్ విలువను రూ.2.30 లక్షలకు పెంచారు జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నన్నాళ్లు నా ఎస్టీలు, నా ఎస్సీలు, నా బీసీలు అంటూ వాళ్ల కొంపలు ముంచాడు వరిగొండలో గిరిజనుల ఇళ్లను పరిశీలించేందుకు నిన్న ఒక ప్రత్యేక టీమ్ వచ్చింది..ఒక్క ఇంటి బేస్మెంట్ కూడా పనికిరాదని ఆ టీమ్ తేల్చింది పనికిరాకుండా బేస్మెంట్లు కట్టిన వారి గొంతు మీద కత్తి పెట్టి అయినా సరే తిరిగి ఆ ఇళ్లు కట్టించాల్సిందేనని స్పష్టం చేశారు.

# త్వరలోనే బుచ్చిరెడ్డిపాళెం మార్కెట్‌ను ప్రారంభిస్తాం

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడి



బుచ్చిరెడ్డి పాళెం, (చైతన్యరథం): పట్టణంలో పి4 విధానం ద్వారా మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణానికి ముందుకు వచ్చిన తేజా డెవలపర్స్ సంస్థ ఎండీ శ్రీనివాసులు రెడ్డిని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభినందించారు. బుచ్చి పట్టణంలో నూతనంగా నిర్మించిన మార్కెట్ కాంప్లెక్స్ ను సందర్శించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న పట్టణ ప్రజావసరాలను దృష్ట్యా మార్కెట్ విస్తరణ చేపట్టామన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి నారాయణ చేతుల మీదుగా త్వరలోనే నూతన మార్కెట్ ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. గతంలో 24 షాపులు వున్న మార్కెట్ కాంప్లెక్స్‌లో ఇప్పుడు కొత్తగా 61 షాపులు నిర్మించడంతో మున్సిపాలిటీకి ఆదాయం పెరగడంతో పాటు 40 మందికి ఉపాధి దొరికిందన్నారు. గ్రేడ్ 2 హోదా పొందిన బుచ్చి పట్టణానికి నూతన మార్కెట్ కాంప్లెక్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు. బుచ్చిరెడ్డి పాళెం తరహాలోనే కోవూరులో కూడా పి4 విధానం ద్వారా నూతన మార్కెట్ నిర్మాణం చేపడతామన్నారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న బుచ్చి మున్సిపల్ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి పట్టణ మున్సిపల్ కమీషనర్ డి బాలకృష్ణ, మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, పార్టీ సమన్వయ కర్త కోడూరు కమలాకర్ రెడ్డి పట్టణ టీడీపీ యూనిట్, క్లస్టర్ బూత్ కమిటీ కన్వీనర్లు , కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు సంస్కరణలతో బడుగువర్గాలకు భరోసా

## ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వెల్లడి



కలిగిరి, (చైతన్యరథం): కలిగిరి మండలంలోని నాగసముద్రం పంచాయతీ పరిధిలోని బొమ్మరాజుచెరువు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేష్ పింఛన్ లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, కళాకారులు, మరియు స్పోజ్ పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులకు స్వహస్తాలతో అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజల సంక్షేమం కోసం అనేక సంస్కరణలను అమలు చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరికీ సమయానికి, పారదర్శకంగా పింఛన్ అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడి

కందుకూరు, (చైతన్యరథం): శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం రూ. 15 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.. వాటిలో భాగంగా రూ. 8 లక్షల నిధులతో ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ నిర్మాణం, రూ. 7 లక్షల వ్యయంతో కొత్త టాయిలెట్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎమ్మెల్యే గారు అధికారులతో కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు అందించే అన్నప్రసాదం నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని, స్వామివారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడికి సులభంగా దర్శనం లభించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అనంతరం అన్నదాన ప్రసాద భవనంలో భక్తులకు అందుతున్న అన్న ప్రసాదాలను పరిశీలించి, వాటి నాణ్యత విషయం గురించి భక్తుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అలాగే దేవస్థానం పరిసర ప్రాంతాలను పరిశీలించి శుభ్రత, సౌకర్యాల మెరుగుదలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా ఆలయ దిగువ భాగంలో దేవస్థానం రూముల వద్ద ఆలయ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఆలయ ఈవో చంద్రశేఖర్, వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ప్రగడ శ్రీనివాసులు, చెరువుపల్లి మాల్యాద్రి, మన్నం మాధవరావు, కామినేని అశోక్ పాల్గొన్నారు.



పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్



దోర్నాల మండలం కటకానిపల్లి గ్రామంలో తుఫాన్ ప్రభావంతో నష్ట పోయిన పంట చేలను డ్రోన్ సహాయంతో పరిశీలిస్తున్న కలెక్టర్ పీ రాజబాబు , యర్రగొండపాళెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, అధికారులు


జోన్-5
(నంద్యాల, కర్నూలు, హిందూపురం, అనంతపురం, కడప)
చైతన్యరథం

# సంక్షేమ పాలనా సారథి సీఎం చంద్రబాబు

### పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వెల్లడి



గుంతకల్లు, (చైతన్యరథం): గుంతకల్ రెండవ వార్డ్ పకీరప్ప కాలనీలో గుంతకల్లు నియోజకవర్గం గౌరవ శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం, ఎమ్మెల్యే సోదరుడు గుంతకల్ మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, గుంతకల్ పట్టణం, ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వార్డులలోని అర్హత కలిగిన లబ్ధిదారులకు 4000 పెన్షన్లను, వికలాంగులకు 6000 పెన్షన్, మంచానికి పరిమితమైన లబ్ధిదారులకు 15000 పెన్షన్ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ దేశంలోనే ఎక్కువ పెన్షన్ అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఇప్పటివరకు ఏ రాష్ట్రంలో కూడా 4000 పెన్షన్ ఇచ్చిన చరిత్ర లేదని, ఆ ఘనత ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడకే దక్కుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. కుటుంబ పెద్ద ఎవరూ లేని వారికి అన్నీ తానై ఇంటికి పెద్ద కొడుకుగా నిలిచి నారా చంద్రబాబునాయుడు, అవ్వ తాతల కోసం 4000 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడం ఎంతో సంతోషకరమని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముక్కన్నగారి గుణశేఖర్, కౌన్సిలర్ మెహర్ నిషా బేగం, ముక్కన్నగారి సాయి, గుంతకల్లు పట్టణ మండల కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా, తలుపుల మండలం, పెద్దన్నవారిపల్లికి విచ్చేసిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలుకుతున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

# తుపాను బాధిత రైతులను ఆదుకుంటాం

### రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి

తోట్లవల్లూరు, నవంబరు 1 : ఇటీవల సంభవించిన మొంథా తుఫాను ప్రభావంతో పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వపరంగా ఆదుకుంటామని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి పేర్కొన్నారు. తుఫాను కారణంగా కురిసిన భారీవర్షాలతోపాటు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు కృష్ణానది ఉప్పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో మండల కేంద్రం తోట్లవల్లూరులోని పంట పొలాలు, పల్లపు ప్రాంతాలు నీటమునిగాయి. ఈ క్రమంలో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ జా సూచనలతో గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి తోట్లవల్లూరు గ్రామ పరిధిలో ఉన్న వెస్టెడ్ కాల్వ ప్రక్షాళనకు శనివారం శ్రీకారంచుట్టారు. కాల్వలో పేరుకుపోయిన గుర్రపుడెక్క, తూడు తదితర చెత్తాచెదారాన్ని పొక్లెయిన్ (ఎస్కేవేటర్ ద్వారా తొలగింపునకు చర్యలు చేట్టారు. పనులకు అయ్యే ఖర్చును పి4 పథకం ద్వారా సేకరించి కాల్వలో పూడికతీత పనులను ప్రారంభించారు. ఈ



సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ.. కాల్వలు, డ్రెయిన్ల దుస్థితికి గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్నారు. వైకాపా ప్రభుత్వం అయిదేళ్లపాటు కాల్వలు, డ్రెయిన్లపై దృష్టిసారించలేదని, దీంతో కాల్వలు, డ్రెయిన్లు గుర్రపుడెక్క, తూడు తదితర చెత్తాచెదారంతో మేటవేసి నీటిపారుదలకు తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయన్నారు. గతపాలకు నిర్లక్ష్యపోకడతో రైతులు నిండామునిగిపోతున్నారన్నారు. డ్రెయిన్లు, కాల్వలు నిర్వహణకు నోచుకోకపోవటంతో ముఖ్యంగా పంట, వాణిజ్య పంటలు సాగుచేస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాల్వలు, డ్రెయిన్ల అభివృద్ధిపై దృష్టిసారించిందన్నారు. మొంథా వంటి ప్రకృతి వైపరిత్యాలను ధీటుగా ఎదుర్కొంటున్నామని, తుఫాను కారణంగా కురిసిన వర్షాలతో పంట నీటమునిగి అన్నదాత పంట నష్టపోయాడన్నారు. దేశానికే అన్నంపెట్టే రైతన్నకు వచ్చిన కష్టం ఎంతో బాధాకరమని, ఈ సమయంలో ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వపరంగా పరిహారం అందజేస్తామన్నారు. తోట్లవల్లూరు గ్రామంతోపాటు మండలంలో జరిగినపంట నష్టాన్ని త్వరితగతిన అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మండలంలో నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరిగేలా చూస్తానని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ అన్నారు.



ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మడకశిర ఎమ్మెల్యే రాజు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి

### పొలంలో దిగి నాట్లేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

వినుకొండ, (చైతన్యరథం): నియోజకవర్గంలో వ్యవసాయ రంగానికి ఆధునిక సాంకేతికతను జోడించేందుకు ఉద్దేశించిన



కార్యక్రమం నూజెండ్ల గ్రామంలో అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులు, వ్యవసాయ అవసరాల కోసం ఉద్దేశించిన అత్యాధునిక వ్యవసాయ డ్రోన్లను చీఫ్ విప్ పంపిణీ చేశారు. ఈ డ్రోన్లు క్రిమిసంహారక మందులు, ఎరువులు చల్లడం వంటి పనులను తక్కువ సమయంలో, సమర్థవంతంగా పూర్తి చేయగలవని ఆయన తెలిపారు. జీవీ గారు మాట్లాడుతూ, "మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. శ్రమను తగ్గించి, దిగుబడిని పెంచడంలో ఈ డ్రోన్లు ఎంతగానో ఉపకరిస్తాయి," అని అన్నారు. జీవీ గారు స్వయంగా గ్రామ పొలంలో దిగి రైతులతో కలిసి వరి నాటు వేశారు. ? ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

### ఘనంగా అమరజీవికి నివాళులు

సత్తెనపలి, (చైతన్యరథం): ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు కన్నా లక్ష్మీ నారాయణపూలమాలవేసి నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవి అయిన మహా పురుషుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





# రైతులు నిశ్చింతగా పంటలు వేసుకోవచ్చు

### కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి భరోసా

కావలి, (చైతన్యరథం): స్థానిక టీడీపీ కార్యాలయంలో ఇరిగేషన్,సోమశిల అధికారులు,నీటి సంఘం అధ్యక్షులు,చెరువు అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు,పార్టీ నాయకులతో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. తుఫాన్ ప్రభావంతో వచ్చిన వరదలను ఎదుర్కొన్న అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. కావలి నియోజకవర్గంలో రైతులు ఉత్సాహంగానే కనిపించారన్నారు. రైతులు పకృతి వైపు ఎదురు చూడాల్సిన అవసరం లేదన్నారు. రైతుల నిశ్చింతగా పంటలు పండించుకోవచ్చున్నారు.




## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపులు

**- ల్యాండ్ అవ్వకుండానే వెనక్కు..**

మానవ బాంబు బెదిరింపుల నేపథ్యంలో జెద్దా నుంచి హైదరాబాద్ వస్తున్న ఇండిగో విమానం దారి మళ్లింది. హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవ్వకుండానే ముంబైకి వెళ్లిపోయింది. శనివారం ఈ సంఘటన చోటు చేసుకుంది. రాజీవ్ గాంధీ ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టు తెలిపిన వివరాల మేరకు.. ఎయిర్ పోర్టు అధికారులకు శనివారం ఉదయం 5.30 గంటల ప్రాంతంలో ఓ మెయిల్ వచ్చింది. ఆ మెయిల్ లో.. 'జెద్దా నుంచి హైదరాబాద్ వస్తున్న ఇండిగో ఫ్లైట్ 6ఈ 68లో మానవ బాంబు ఉంది. 1984లో మద్రాస్ ఎయిర్ పోర్టులో జరిగిన బాంబు దాడి స్టైల్లో ఈ దాడి జరుగుతుంది. ఎల్‌టీటీఈ.. ఐఎస్ఐ ఈ దాడికి ప్లాన్ చేసింది' అని రాసి ఉంది. దీంతో ఎయిర్‌పోర్టు అధికారులు అప్రమత్తం అయ్యారు. సదరు విమానానికి సమాచారం ఇచ్చారు. మానవ బాంబు దాడి బెదిరింపుల నేపథ్యంలోనే ఆ ఇండిగో విమానం హైదరాబాద్‌లో ల్యాండ్ అవ్వలేదు. అటు నుంచి అటే ముంబై వెళ్లిపోయింది. ఇండిగో అధికార ప్రతినిధి కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఈ మేరకు ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు..ఆ ప్రకటనలో 'నవంబర్ 1న ఇండిగో ఫ్లైట్ 6ఈ 68కు బాంబు బెదిరింపు వచ్చింది. జెద్దా నుంచి హైదరాబాద్ రావాల్సిన విమానం ముంబై వెళ్లిపోయింది. ప్రోటోకాల్ ప్రకారం మేము సంబంధిత అధికారులకు విషయం చెప్పాం. వారికి పూర్తిగా సహకరించాం. సెక్యూరిటీ చెక్స్ పూర్తి చేశామని పేర్కొన్నారు.

## నైట్ షిఫ్ట్‌లో ఉద్యోగుల గొడవ.. ఆఫీస్‌లో దారుణ హత్య

ఈ మధ్య కాలంలో క్షణికావేశంలో చోటుచేసుకుంటున్న దారుణాలకు లెక్క లేకుండా పోయింది. చిన్న చిన్న విషయాలే ప్రాణాంతకంగా మారుతున్నాయి. ఓ మనిషి మరో మనిషిని చంపేస్తున్నాడు. తాజాగా, ఓ యువకుడు తన సహోద్యోగిని డంబెల్‌తో ఆఫీస్‌లోనే కొట్టి చంపాడు. లైట్లు ఆఫ్ చేసే విషయంలో గొడవ కారణంగా ఇంత దారుణానికి తెగబడ్డాడు. ఈ సంఘటన కర్ణాటకలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఏపీలోని విజయవాడకు చెందిన 24 ఏళ్ల సోమల వంశీ.. కర్ణాటకలోని చిత్ర దుర్గకు చెందిన 41 ఏళ్ల భీమేష్ బాబు బెంగళూరులోని దాత డిజిటల్ బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నారు. సినిమా షూటింగ్‌లకు సంబంధించిన వీడియోలను ఈ దాత డిజిటల్ బ్యాంకులో ప్రతీ రోజూ స్టోర్ చేస్తూ ఉంటారు. వంశీ, భీమేష్ శుక్రవారం నైట్ షిఫ్ట్‌కు వచ్చారు. శనివారం తెల్లవారుజామున ఆఫీస్‌లోని లైట్లు ఆఫ్ చేసే విషయంలో ఇద్దరికీ గొడవ అయింది. ఆ గొడవ చినికి చినికి గాలి వానలా మారింది. ఒకరిపై ఒకరు దాడి చేసుకోవటం మొదలెట్టారు. ఈ నేపథ్యంలోనే వంశీ డంబెల్‌తో భీమేష్‌పై దాడి చేశాడు. తలపై విచక్షణా రహితంగా కొట్టి చంపేశాడు. హత్య చేసిన తర్వాత అతడు నేరుగా గోవిందరాజ్ నగర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. పోలీసుల ఎదుట లొంగిపోయాడు.

# సత్యసాయి సంజీవని ఆసుపత్రిలో మోదీ

**- చిన్నారులతో ముచ్చట్లు**



రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పూర్ సత్యసాయి సంజీవని ఆస్పత్రిని శనివారం ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు. బిల్ కౌంటర్ ఊసే లేని ఆస్పత్రులుగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రులలో ఒకటైన ఆసుపత్రి ఇది. ఈ సందర్భంగా చిన్నపిల్లల గుండె సంబంధ శస్త్రచికిత్సలకు ప్రత్యేకమైన ఈ ఆస్పత్రిలో ఆపరేషన్లు పూర్తయి ఆరోగ్యంగా ఉన్న చిన్నారులతో పీఎం సమావేశమయ్యారు. తొలుత ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధానిని వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్ వ్యవస్థాపకులు సద్గురు మధుసూదన్ సాయి ఆహ్వానం పలికారు. అనంతరం సత్యసాయి ఆస్పత్రుల ఛైర్మన్ శ్రీనివాసన్ ప్రధానికి సత్యసాయి చిత్రపటాన్ని అందజేశారు. ముందుగా ప్రధాని భగవాన్ సత్యసాయి బాబా విగ్రహానికి మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం చికిత్స పొందిన చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు. వారి ప్రశ్నలకు ఓపిగ్గా సమధాన మిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్రికెటర్, సత్యసాయి సంజీవని హాస్పటల్స్ ట్రస్టుల్లో ఒకరైన సునీల్ గవాస్కర్ పాల్గొన్నారు. వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్‌లో భాగంగా సత్యసాయి సంజీవని ఆస్పత్రులు పనిచేస్తాయి. ఈ మిషన్ 100కు పైగా పేద దేశాల్లో వైద్యం, విద్య, పోషకాహార రంగాలలో సేవలందిస్తోంది. ప్రపంచంలోనే అతి పెద్ద ఉచిత పిడియాట్రిక్ కార్డియాక్ చైన్ ఆఫ్ హాస్పటల్స్‌గా సంజీవనీ ఆస్పత్రులు గుర్తింపు పొందాయి. అలాగే 25 రాష్ట్రాలలో 4 కేంద్ర పాలిత ప్రాంతాలలో రోజూ కోటి మంది ప్రభుత్వ పాఠశాలల చిన్నారులకు పోషకాహారాన్ని అందిస్తోంది. అంతేకాదు దేశంలోనే మొట్టమొదటి ఉచిత ప్రైవేటు వైద్య కళాశాలను కూడా నిర్వహిస్తోంది. 2023లో ఈ మెడికల్ కాలేజీని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు.

దేశవ్యాప్తంగా 12 సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులతో పాటు శ్రీలంక, ఫిజీ, నైజీరియా, అమెరికా దేశాల్లో మరో 4 ఆస్పత్రులు ఉన్నాయి. ఆంధ్ర-కర్నాటక సరిహద్దుల్లోని బెంగళూరు ఎయిర్ పోర్టుకు 30 కిలోమీటర్ల దూరంలో ముద్దెనహళ్లిలోని సత్యసాయి గ్రామంలో ఈ సంస్థ గ్లోబల్ హెడ్ క్వార్టర్స్ ఉంది. ఇక్కడ గడిచిన మూడున్నరేళ్లుగా 340 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిత్యం వేలాది మంది రోగులకు ఉచితంగా సేవలందిస్తోంది. మరి కొద్ది రోజుల్లో 600 పడకల ఆస్పత్రిని ఇక్కడ ప్రారంభించబోతున్నారు. ప్రపంచంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రారంభానికి సిద్ధమవు తున్న అతి పెద్ద ఆస్పత్రి ఇదే. ఇక్కడ కూడా బిల్లింగ్ కౌంటర్ అన్న ఊసే ఉండదు. ఈ ఆస్పత్రులలో ఇప్పటివరకు 37 వేల మంది చిన్నారులకు ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు అందించారు. 15,900 మంది గర్భిణులకు ఉచితంగా డెలివరీలు చేశారు. 30 లక్షల మందికిపైగా ఔట్ పేషంట్లకు చికిత్సనందించారు. లక్షా 40 వేల మందికి పైగా ఇన్‌పేషంట్లకు చికిత్స చేశారు. ఇక ఎద్యుకేషన్‌కు సంబంధించి దేశంలోనే ఉచిత వైద్య కళాశాలతో పాటు సత్యసాయి యూనివర్శిటీ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్ పేరిట ఓ విశ్వవిద్యాలయం కూడా ఉంది. వాటితో పాటు కర్నాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో 6వ తరగతి నుంచి పీహెచ్‌డీ వరకు విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా విద్యను అందిస్తున్నారు. కట్టుబట్టలతో విద్యార్థులు చేరితే చాలు.. డిగ్రీలు తీసుకొని బయటకు రావచ్చు. దేశంలోని చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడమే లక్ష్యంగా అన్నపూర్ణ ట్రస్ట్ ద్వారా సాయి ష్యూర్ పోషకాహారాన్ని ప్రభుత్వ పాఠశాల చిన్నారులకు అందిస్తోంది. 2012లో సద్గురు మధుసూదన్ సాయి నేతృత్వంలో ప్రారంభమైన వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్ కేవలం 13 ఏళ్లలోనే 100 దేశాల్లో విస్తరించి సత్యసాయి ఆశయానికి కృషి చేస్తోంది.

# ఛత్తీస్‌గఢ్ న్యూ అసెంబ్లీ భవనం ప్రారంభం



రాయపూర్: అంబేద్కర్ సారథ్యంలో రాజ్యాంగాన్ని రచించిన వారిలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన పలువురు కీలక నేతలు ఉన్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నవ రాయపూర్‌లో నూతనంగా నిర్మించిన ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ భవంతిని ప్రధాన మంత్రి శనివారం ప్రారంభించారు. రాష్ట్ర అభివృద్ధి జర్నీలో స్వర్ణ యుగానికి ఇది ప్రారంభమని ఆ సందర్భంగా ఆయన అభివర్ణించారు. ఛత్తీస్‌గఢ్‌తో తనకున్న అనుబంధాన్ని ప్రధాని వివరిస్తూ తన కెరీర్‌ను మలుచుకోవడంలో రాష్ట్రం, రాష్ట్ర ప్రజల ఆశీర్వాదం ఎంతో ఉందని అన్నారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లి అని, ఈ ఏడాది దేశానికి 'అమృత్ మహోత్సవ్' అని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ కలల సాకారానికి తాను సాక్షినని అన్నారు. నూతన అసెంబ్లీ భవన ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.


**వాజ్‌పేయికి నివాళులు**

ఈ సందర్భంగా మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ప్రధాని ఆవిష్కరించారు. ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. వాజ్‌పేయి విజన్ కారణంగానే 25 ఏళ్ల క్రితం ఛత్తీస్‌గఢ్ ఏర్పాటయిందని మోదీ గుర్తుచేశారు. ఛత్తీస్‌గఢ్ అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కిందని, మాజీ ప్రధాని కలలు సాకారమయ్యాయని అన్నారు. అసెంబ్లీ కొత్త భవంతి ప్రారంభోత్సవ కార్యక్రమంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ స్పీకర్ రమణ్ సింగ్, ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, అసెంబ్లీలో విపక్ష నేత చరణ్ దాస్ మహంత తదితరులు పాల్గొన్నారు. నవ రాయపూర్‌లో 51 ఎకరాల స్థలంలో రూ.324 కోట్లతో నూతన అసెంబ్లీ భవన నిర్మాణం జరిగింది. ఛత్తీస్‌గఢ్ సాంస్కృతిక గుర్తింపు, ప్రగతిశీల స్ఫూర్తికి నూతన విధానసభ కాంప్లెక్ ప్రతీకగా నిలుస్తుందని ప్రభుత్వం ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది.

# మళ్లీ పాక్ ఏదైనా మూర్ఖపు చర్యకు దిగితే..

**- భారత ఆర్మీ చీఫ్ వార్నింగ్**

అఫ్ఘనిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌పై నోరు పారేసుకుంటున్న పాక్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ గట్టి వార్నింగ్ ఇచ్చారు. పాక్ మళ్లీ ఏదైనా మూర్ఖపు చర్యకు దిగితే ఆపరేషన్ సిందూర్ రెండో రౌండ్‌కు తాము రెడీగా ఉన్నామని అన్నారు. 'ఆపరేషన్ సింధూర్ 2.0కు భారత సాయుధ దళాలు సిద్ధంగా ఉన్నాయి. ముగ్గురు స్నేహితులు (త్రివిధ దళాధిపతులు) సాయుధ దళాలను ముందుండి నడిపిస్తే మమల్ని ఎవరూ ఎదుర్కోలేరు' అని అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం రేవా జిల్లాలోని సైనిక్ స్కూల్‌ను సందర్శించిన ఆయన ఈ హెచ్చరిక చేశారు. ఆపరేషన్ సిందూర్ ముగింపు ఎప్పుడో భారత్ తప్ప ఇతరులెవరూ నిర్ణయించలేరని కూడా తేల్చి చెప్పారు. పాక్ తగిన గుణపాఠం నేర్చుకుందని



తాము భావించినప్పుడే ఆపరేషన్ సిందూర్ ముగుస్తుందని అన్నారు. సైన్యానికి నేతృత్వం వహిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ, నావికాదళాధిపతి అడ్మిరల్ దినేశ్ త్రిపాఠీ ఇద్దరూ 1970ల్లో కలిసి చదువుకున్నారు. అప్పట్లో రేవా సైనిక్ స్కూల్లో క్లాస్ 5ఏ తరగతిలో క్లాస్ మేట్స్‌గా ఉన్నారు. ఆ తరువాత ఇద్దరు అంచెలంచెలుగా ఎదుగుతూ సాయుధ దళాల అధిపతులయ్యారు. భారత్‌తో యుద్ధం జరిగే అవకాశం ఉందని ఇటీవల పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈసారి యుద్ధంలో తాము గతంలో కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని కూడా అన్నారు. ఈ నేపథ్యంలో భారత ఆర్మీ ఛీఫ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడికి ప్రతీకారంలో భారత్ మే 6,7 తేదీల్లో ఆపరేషన్ సిందూర్ పేరిట దాడులు చేసి పాక్ పాలక వర్గానికి, అక్కడి ఉగ్రమూకలకు వెన్నులో వణుకు పుట్టించింది.

## మేమిద్దరం చెబితేనే నమ్మండి..

**- నాయకత్వ మార్పుపై డీకే శివకుమార్**

బెంగళూరు: కర్ణాటకలో నాయకత్వ మార్పు జరిగే అవకాశాలున్నాయంటూ వస్తున్న ఊహాగానాలను ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మరోసారి కొట్టిపేశారు. రాష్ట్ర ప్రభుత్వంలో నేతలంతా ఐక్యంగా ఉన్నారని చెప్పారు. నాయకుడి కోసం మీడియానో, పార్టీలోని వారో వెతకాల్సిన అవసరం లేదని అన్నారు. నాయకత్వ మార్పు విషయంపై తాను కానీ ముఖ్యమంత్రి కానీ చెబితేనే నమ్మాలని, ఇంకెవరు చెప్పినా దానికి విలువ లేదని శనివారంనాడు కంఠీరవ స్టేడియంలో మీడియాతో మాట్లాడుతూ డీకే చెప్పారు. సీఎంతో మునుపటి లాగానే చక్కటి సమన్వయం కొనసాగుతోందని, అందరూ ఐక్యంతో ఉండటం వల్లే 136 నియోజకవర్గాల్లో గెలిచి 140కి బలం పెరిగిందని చెప్పారు. ప్రతిపాదిత టన్నెల్ రోడ్ ప్రాజెక్టును బీజేపీ వ్యతిరేకించడంపై మాట్లాడుతూ అసెంబ్లీ విపక్ష నేత ఆర్.అశోక నాయకత్వంలో టన్నెల్ రోడ్ అంశంపై కమిటీ వేయడానికి తాను సిద్ధమేనని స్పష్టం చేశారు.

# అమెరికా సంపద ఆవిరి!

## షట్‌డౌన్ ఎఫెక్ట్‌తో రూ.62వేల కోట్లు మాయం



అమెరికా ప్రభుత్వం ప్రస్తుతం షట్‌డౌన్‌లో ఉంది. కీలకమైన బిల్లుల విషయంలో అధికార, విపక్ష చట్టసభ సభ్యులమధ్య సయోధ్య కుదరకపోవడమే ఇందుకు కారణం. 31 రోజులుగా అగ్రదేశ ఆర్థిక వ్యవస్థ మూసివేత కొనసాగుతుండటంతో.. అమెరికా సంపదలో 7 బిలియన్ డాలర్లు (రూ.62,149 కోట్లకు పైగా) ఆవిరైనట్టు కాంగ్రెస్ నేషనల్ బడ్జెట్ కార్యాలయం అంచనా వేస్తోంది.

"ఈ షట్‌డౌన్ వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ నుంచి 7 బిలియన్ డాలర్ల సంపద శాశ్వతంగా ఆవిరైంది. ఇది ఇంకా కొనసాగితే.. ఆరు వారాలకు 11 బిలియన్ డాలర్లు, ఎనిమిది వారాలకు 14 బిలియన్ డాలర్ల మేర ఆర్థికనష్టం ఏర్పడుతుంది" అని బడ్జెట్ ఆఫీస్ అంచనాలు వెలువడ్డాయి. ఈ షట్‌డౌన్ ఎఫెక్ట్ చిన్నగా మొదలై ఆర్థికవ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుందని కేపీఎంజీ సంస్థలోని చీఫ్ ఎకానమిస్ట్ డయాన్ స్వాంక్ ఆందోళన వ్యక్తంచేశారు. "ఆర్థికవ్యవస్థ బలహీనంగా ఉంది. ఈ షట్‌డౌన్ వంటివి ఊహించిన దానికంటే పెద్ద సమస్యగా పరిణమించొచ్చు" అని మూడీస్ అనలిటిక్స్‌కు చెందిన మార్క్ జాండీ హెచ్చరించారు. 1981నుంచి అమెరికా ప్రభుత్వం 15సార్లు మూతపడింది. అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో.. 2018-19 మధ్య దాదాపు 35 రోజులపాటు ప్రభుత్వం మూతపడింది. దేశ చరిత్రలోనే అది సుదీర్ఘమైన షట్‌డౌన్‌గా నిలిచింది. ప్రస్తుతం చట్టసభ సభ్యుల్లో రాజీ సూచనలు కనిపించకపోవడంతో.. గత రికార్డును దాటి ఈ షట్‌డౌన్ మరింతకాలం కొనసాగుతుందా..? అనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ఇప్పటికే బలహీనంగా ఉన్న జాబ్ మార్కెట్‌పై ఈ ప్రభావం కనిపిస్తోందని ఆర్థిక నిపుణులు అంటున్నారు. ఆర్థిక, విధానపరమైన అనిశ్చితి కారణంగా పలు సంస్థలు పెట్టుబడుల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. మరికొన్ని కృత్రిమమేధ, ఆటోమేషన్‌ను పరీక్షిస్తున్నాయి. ఇవన్నీ ఉద్యోగాలకు కోత పెడుతున్నాయని పేర్కొంటున్నారు. ఈ మూసివేతవల్ల వెంటనే ఆర్థిక ప్రభావం పడకపోయినా.. దీర్ఘకాలంగా కొనసాగితే మాత్రం ఆర్థిక వృద్ధి మందగిస్తుంది. మార్కెట్లకు అంతరాయం కలిగిస్తుంది. ఇవన్నీ ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని, ప్రతివారం ఆర్థిక వృద్ధిలో 0.1నుంచి 0.2 పాయింట్లు తగ్గొచ్చని విశ్లేషకులు అంచనా వేశారు.

# 'ఆమె మతం మారదు'!



తన సతీమణి ఉషా వాన్స్ క్రిస్టియన్ కాదని, ఆమెకు మతం మారే ఆలోచన లేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ శుక్రవారం పేర్కొన్నారు. ఉష ఏదో రోజు క్రైస్తవంలోకి మారుతుందని ఆశిస్తున్నట్టు అంతకు ముందు తాను చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఆయన ఈమేరకు 'ఎక్స్'లో స్పందించారు. "నా మతాంతర వివాహం గురించి ప్రశ్నలు వస్తున్నాయి. ప్రజాప్రతినిధి కావడంతో వీటి గురించి తెలుసుకునేందుకు ఆసక్తిగా ఉండటం సహజం. వీటిపై మాట్లాడకుండా తప్పించుకోలేను. నా మత విశ్వాసాలను నేను గౌరవిస్తాను. నా సతీమణి కూడా చాలా ఏళ్ల క్రితమే ఇందుకు అంగీకరించింది. ఆమె క్రిస్టియన్ కాదు. మతం మారే ఆలోచన కూడా లేదు. కానీ, ఇతర మతాంతర వివాహాలు, బంధాల్లో మాదిరిగానే.. ఏదో ఒక రోజు నా దృష్టితో ఆలోచిస్తుందని ఆశిస్తున్నా. ఏదేమైనా ఆమెను ప్రేమిస్తూ, ఆమెకు అండగా ఉంటూనే ఉంటా. ఆమె నా భార్య అయినందున అన్ని విషయాలపై ఆమెతో మాట్లాడతా" అని జేడీ వాన్స్ వ్యాఖ్యానించారు.

# ఆ అవశేషాలు బందీలవి కావు

- **ఇజ్రాయెల్ ప్రకటన**
- **శాంతి ఒప్పందానికి కొత్త సవాళ్లు**

కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా బందీల మృతదేహాలను హమాస్ సంస్థ ఇజ్రాయెల్‌కు అప్పగిస్తోంది. ఈ క్రమంలోనే ఇటీవల రెడ్‌క్రాస్ ద్వారా ముగ్గురి అవశేషాలను చేరవేసింది. అయితే, అవి బందీలకు చెందినవి కావని ఇజ్రాయెల్ ప్రకటించింది. రఫాలో ఇజ్రాయెల్ సైనికుడి హత్య, అనంతరం గాజాలో ఐడీఎఫ్ దాడుల్లో 100 మందికిపైగా మృతి, ఇప్పుడు అవశేషాల తారుమారువంటి వ్యవహారాలు శాంతి ఒప్పందానికి సవాల్ విసురుతున్నాయి.

ఇజ్రాయెల్ ఇటీవల 30మంది పాలస్తీనీయుల మృతదేహాలను గాజాకు అప్పగించింది. అనంతరం హమాస్ గుర్తుతెలియని ముగ్గురి అవశేషాలను రెడ్‌క్రాస్ ద్వారా చేరవేసింది. అనంతరం ఇజ్రాయెల్ వాటిని పరీక్షించింది. ఆ అవశేషాలు 2023 అక్టోబరు 7నాటి దాడుల సమయంలో హమాస్‌కు బందీలుగా పట్టుబడిన వారివి కావని నిఘా వర్గాలను ఉటంకిస్తూ ఓ సైనికాధికారి పేర్కొన్నారు. ప్రధాని కార్యాలయం శనివారం ఈ విషయాన్ని ధ్రువీకరించింది. అవి బందీల అవశేషాలు కావని చెప్పింది. అవి ఎవరివో తెలియాల్సి ఉంది. మృతదేహాల అప్పగింతకు ముందు నమూనాలు అందజేసేందుకు తాము ముందుకొచ్చామని, కానీ ఇజ్రాయెల్ నిరాకరించిందని హమాస్ ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా మధ్యవర్తిత్వంతో కుదిరిన శాంతి ఒప్పందం అక్టోబరు 10న అమల్లోకి వచ్చింది. అప్పటినుంచి హమాస్ 17మంది బందీల అవశేషాలను అప్పగించింది. మిగతా 11మంది మృతదేహాలను తిరిగి ఇవ్వడంలో మీనమేషాలు లెక్కిస్తోంది. అప్పుడప్పుడు ఒకరిద్దరివి చొప్పున అప్పగిస్తోంది. మరోవైపు.. ఇజ్రాయెల్ ఇప్పటివరకు 225మంది పాలస్తీనీయుల మృతదేహాలు అప్పగించింది. వాటిలో 75 భౌతిక కాయాలను మాత్రమే వారి కుటుంబాలు గుర్తించినట్టు గాజా ఆరోగ్యశాఖ తెలిపింది.





## ఢీకొట్టుకున్న విమానాలు

అమెరికాలోని ఓ విమానాశ్రయంలో ఆగి ఉన్న విమానాన్ని మరో విమానం ఢీకొంది. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి ఫ్లోరిడా నుంచి తిరిగి వస్తున్న యునైటెడ్ ఎయిర్‌లైన్స్ విమానం న్యూయార్క్‌లోని లాగార్డియా విమానాశ్రయంలో దిగుతుండగా.. టాక్సీవేలో ఆగిఉన్న మరో యునైటెడ్ ఎయిర్‌లైన్స్ విమానం వెనుక భాగాన్ని ఢీకొంది. ప్రతికూల వాతావరణం కారణంగా ఆగిఉన్న విమానం కనిపించకపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనలో విమానాలు పాక్షికంగా దెబ్బతిన్నట్టు అధికారులు పేర్కొన్నారు. అయితే ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. విమానం ఢీకొన్న వెంటనే అందులోనుంచి వెంటనే ప్రయాణికులను దింపేసి.. రెండు విమానాలను క్షుణ్ణంగా తనిఖీ చేసినట్టు తెలిపారు. ప్రమాద సమయంలో రెండు విమానాల్లో 328మంది ప్రయాణికులు సహా 15మంది సిబ్బంది ఉన్నట్టు సమాచారం.

### టాంజానియాలో

## 700 మంది మృతి

**అధ్యక్ష ఎన్నికల అనంతరం పెట్రేగిన హింస**



టాంజానియా అధ్యక్ష ఎన్నికల అనంతరం ఆ దేశంలోని వివిధ నగరాల్లో చెలరేగిన హింసాత్మక ఘటనల్లో 700మందికి పైగా ప్రజలు మృతి చెందారు. ప్రస్తుత అధ్యక్షురాలు సమీయా సులూహు హసాన్ తన అధికారాన్ని కాపాడుకునేందుకు ప్రత్యర్థులను అణచివేశారని, జైలులో బంధించి ఎన్నికల్లో పాల్గొనకుండా అడ్డుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గందరగోళ పరిస్థితుల్లో ఎన్నికలు ముగియగా.. ఆ ఫలితాలను ప్రకటించొద్దంటూ రాజధాని దారే స్సలాంతోపాటు వివిధ నగరాల్లో ప్రజలు భారీఎత్తున నిరసనలకు దిగారు. సమీయా సులూహు పోస్టర్లను చింపివేశారు. పోలీసులతో ఘర్షణకు దిగారు. హింసాత్మక ఘటనలను నివారించేందుకు సైన్యం రంగంలోకి దిగి పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించింది. శుక్రవారం సైతం నిరసనలు కొనసాగాయి. రాజధాని దారే స్సలాంలోనే 350మంది వరకూ చనిపోయారనే వార్తలు వస్తున్నాయి.

## రష్యా లక్ష్యం పొక్రొవిస్క్: జెలెన్ స్కీ

అత్యంత కీలకమైన పొక్రొవిస్క్ నగరాన్ని స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా ఉక్రెయిన్‌లోని తూర్పు దొనెస్క్ ప్రాంతంలో రష్యా దాదాపు 1,70,000మంది సైనికుల్ని మోహరించిందని అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్ స్కీ శుక్రవారం ఆరోపించారు. అయితే వారు పొక్రొవిస్క్‌ను స్వాధీనం చేసుకోకుండా తమ బలగాలు సమర్థంగా తిప్పికొడుతున్నాయని తెలిపారు. ఉక్రెయిన్‌లోని కొన్ని కీలక నగరాలు తమ అధీనంలోకి వస్తున్నాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించిన నేపథ్యంలో జెలెన్ స్కీ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది.



# అద్భుతానికి అడుగు దూరంలో..!

## అమ్మాయిల జట్టు చరిత్ర సృష్టిస్తుందా?

## నేడు దక్షిణాఫ్రికాతో వన్డే వరల్డ్ కప్ ఫైనల్

అద్భుతానికి అడుగు దూరంలో నిలిచిన అమ్మాయిల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించాలని దేశం మొత్తం కోరుకుంటోంది. నవంబర్ 2 ఆదివారం.. ఈ తేదీని చరిత్రలో నిలిచిపోయేలా చేయాలంటే టీమిండియా విజృంభించాల్సిందే. సెమీస్‌లో ఆసీస్‌పై చూపించిన తెగువను పునరావృతం చేస్తేనే.. మహిళల క్రికెట్ చరిత్రలో టీమిండియా తిరుగులేని శక్తిగా అవతరిస్తుంది. మహిళల వన్డే ప్రపంచ కప్ 2025 తుది అంకానికి చేరుకుంది. ఆస్ట్రేలియాతో సెమీ ఫైనల్లో కొండంత లక్ష్యాన్ని (339) ఛేదించి.., దక్షిణాఫ్రికాతో తుదిపోరుకు సిద్ధమైంది. సెమీ ఫైనల్లో ఆసీస్ను మట్టి కరిపించిన ఉత్సాహంతో టీమ్ ఇండియా.. ఇంగ్లాండ్‌పై 125 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన ఆనందంలో దక్షిణాఫ్రికా ఫైనల్లోకి అడుగుపెట్టాయి. టోర్నీలో మొదట తడబాటుకు గురైనా.. తర్వాత తేరుకొని.. ఆఖరుకు ఫైనల్‌కు చేరుకున్న టీమ్ ఇండియా ప్రస్థానం ఉత్కంఠగా సాగింది. టీమిండియా తొలిసారి కప్‌ను సగర్వంగా అందుకోవాలని అభిమానులు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. అయితే భారత్‌తో తలపడనున్న దక్షిణాఫ్రికా కూడా ఇప్పటి వరకు ఐసీసీ వన్డే ప్రపంచ కప్‌ను ఒక్కసారి కూడా అందుకోలేదు. టీమిండియా గెలిచినా.. ఓడినా.. ఈ సారి కొత్త ఛాంపియన్ అవతరించనుంది. దీంతో తమ చిరకాల స్వప్నాన్ని నెరవేర్చుకునేందుకు ఇరు జట్లు సిద్ధమవుతున్నాయి.




### లారాను కట్టడి చేస్తేనే..

సౌతాఫ్రికా జట్టు ప్రధాన బలం కెప్టెన్ లారా వాల్వార్ట్. ఈ వన్డే ప్రపంచ కప్‌లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో అగ్రస్థానం ఆమెదే. సెమీస్‌లో ఇంగ్లండ్‌పై ఏకంగా 169 పరుగుల భారీ ఇన్నింగ్స్ ఆడింది. మొత్తంగా 8 మ్యాచ్‌లు ఆడిన లారా.. 470 పరుగులు చేసింది. అలాగే తజ్మిన్ బ్రిట్స్, మారిజాన్ కాప్, నాడిన్ డి క్లెర్క్ మంచి టచ్లో ఉన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో వీరిని త్వరగా పెవిలియన్‌కు పంపాల్సి ఉంటుంది. ఏమాత్రం అవకాశం చిక్కినా వీరు భారత్ నుంచి మ్యాచ్‌ను లాగేసుకుంటారు. క్రమశిక్షణతో లైన్ అండ్ లెన్త్ బంతులతో మన బౌలర్లు విరుచుకుపడితే అదేం అసాధ్యం కాదు. ఈ ట్రోఫీలో టీమిండియా-సౌతాఫ్రికా జట్లు ఒకసారి తలపడ్డాయి. ఇందులో సఫారీ జట్టే విజయాన్ని సాధించింది. గ్రూప్ స్టేజ్‌లో ఓడిపోయినా ఇప్పటికైతే నష్టం కలగలేదు. కానీ, ఫైనల్‌లో మాత్రం అదే ఫలితాన్ని పునరావృతం చేయకూడదు. ఇక్కడ ట్రోఫీనే కోల్పోవాల్సి వస్తుంది.

### 'కాప్'తో కష్టమే..

సౌతాఫ్రికాను ఏ విధంగానూ తక్కువ అంచనా వేయడానికి లేదు. అటు బ్యాటింగ్‌లోనూ, ఇటు బౌలింగ్‌లోనూ సమర్థంగా రాణించగలిగే ప్లేయర్లు ఉన్నారు. ముఖ్యంగా ఆ జట్టు ప్రధాన పేసర్ కాప్. చురకత్తుల్లాంటి బంతులను సంధిస్తూ ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తుంది. అత్యంత బలమైన ఇంగ్లండ్ బ్యాటింగ్ లైనప్‌ను కకావికలం చేయడంలో 'కాప్'దే కీలక పాత్ర. ఆమెతో పాటు ఖాఖా కూడా చాలా డేంజర్. వీరిద్దరితో టీమిండియా కాస్త చూసుకుని జాగ్రత్తగా ఆడాల్సిందే.

### టీమ్ ఇండియాదేపై చేయి

టీమిండియా, దక్షిణాఫ్రికా జట్లు వన్డేల్లో ఇప్పటి వరకు 34 సార్లు తలపడ్డాయి. టీమ్ ఇండియా 20 సార్లు విజయం సాధిస్తే, దక్షిణాఫ్రికా 13సార్లు గెలిచింది. ఒక మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. అయితే.. ప్రస్తుత వరల్డ్ కప్ (2025)లో అక్టోబర్ 9న విశాఖ పట్నం వేదికగా ఇరుజట్లకు జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆ పోరులో తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా 49.5ఓవర్లలో 251పరుగులకు ఆలౌటైంది. దక్షిణాఫ్రికా జట్టు 48.5 ఓవర్లలో 7వికెట్లు కోల్పోయి 252 పరుగులు చేసింది.

### బలంగా భారత జట్టు

ప్రస్తుతం టీమ్ ఇండియా జట్టు మంచి ఫామ్‌లో ఉంది. ఓపెనర్ స్మృతి మందాన మంచిటచ్‌లో ఉంది. ఆమె ఇప్పటివరకు టోర్నీలో ఎనిమిదిమ్యాచుల్లో 389 పరుగులు చేసింది. ఇందులో ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. దురదృష్టవశాత్తూ గాయానికి గురైన ప్రతీక రావల్ జట్టుకు దూరమైంది. ఆమె స్థానంలో షెఫాలీ వర్మవచ్చింది. సెమీస్‌లో ఆమె పెద్దగా పరుగులు చేయనప్పటికీ.. క్రీజులో ఉన్నంతవరకు మంచి దూకుడుగానే కనిపించింది. లేడీ సెహ్వాగ్‌గా పేరున్న ఆమె ఫైనల్లో సౌతాఫ్రికాపై విజృంభించే అవకాశం ఉంది.కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ కూడా ప్రస్తుత వరల్డ్‌కప్‌లో చక్కగా రాణిస్తోంది. ఇప్పటి వరకు ఏడు ఇన్నింగ్స్‌లో ఆమె 240 పరుగులు చేసింది. ఇందులో రెండు అర్ధసెంచరీలు ఉన్నాయి. మధ్యలో జట్టుకు దూరమై తిరిగి స్థానాన్ని దక్కించుకున్న జెమీమా రోడ్రిగ్స్ సెమీఫైనల్‌లో సెంచరీతో ఫామ్లోకి కొచ్చింది. ఆ శతకంతో ఆమె సెమీస్లో ఆసీస్‌పై టీమ్ ఇండియా నెగ్గడంలో కీలకపాత్ర పోషించింది. బౌలింగ్ విభాగంలోనూ టీమ్ ఇండియా బలంగానే కనిపిస్తోంది. దీప్తి శర్మ, శ్రీచరణి, క్రాంతి గౌడ్,స్నేహ్ రాణా, ఆల్రౌండర్ అమన్ జ్యోత్ కౌర్‌తో బౌలింగ్ యూనిట్ సమతూకంగా ఉంది. అయితే, ఇక్కడ జట్టు కూర్చే ప్రధానం కానుంది. ఐదుగురు ప్రధాన బౌలర్లతోనే బరిలోకి దిగుతుందా.. అదనంగా బౌలర్‌ను తీసుకుంటుందా.. అనేది ఆసక్తికరమే. ఎందుకంటే అమనజ్యోత్‌ను ఆరో బౌలర్ మేనేజ్మెంట్ వినియోగిస్తోంది. దక్షిణాఫ్రికా లోయర్ ఆర్డర్‌పైనా దృష్టి పెట్టాలంటే మెయిన్ బౌలర్ అవసరం ఉంటుందనేది విశ్లేషకుల అంచనా.

కష్టం.. కష్టం.. అనుకున్న ఆసీస్ మీదే.. భారీ స్కోరును ఛేదించి మరీ టీమ్ ఇండియా చరిత్రాత్మక విజయాన్ని కైవసం చేసుకుంది. అదే ఊపుతో ఫైనల్లోనూ సౌతాఫ్రికాను ఓడించి తొలిసారిగా వరల్డ్ కప్పు కైవసం చేసుకోవాలని టీమ్ ఇండియా అభిమానులు కోరుకుంటున్నారు.



## కప్ కొడితే.. బీసీసీఐ భారీ బొనాంజా

మహిళల వన్డే ప్రపంచ కప్-2025 తుది అంకానికి చేరుకుంది. ఆదివారం ముంబయి వేదికగా జరగనున్న ఫైనల్లో భారత్‌తో దక్షిణాఫ్రికా తలపడనుంది. భారత్ ఇప్పటివరకు రెండు సార్లు(2005, 2017) ఫైనల్ చేరినా విశ్వవిజేతగా నిలవలేక పోయింది. ఇప్పుడు మూడోసారి అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతోంది.భారత అమ్మాయిలు ప్రపంచ కప్ సాధిస్తే..వారికి భారీ బొనాంజా ఇవ్వాలని బీసీసీఐ యోచిస్తున్నట్లు సమాచారం.భారత పురుషుల జట్టు 2024-టీ20 ప్రపంచ కప్ గెలిచినప్పుడు ఆటగాళ్లు, సహాయక సిబ్బందికి కలిపి బీసీసీఐ రూ.125కోట్ల ప్రైజ్‌మనీ అందించింది. ఒకవేళ హర్మన్ ప్రీత్ సేన విశ్వవిజేతగా నిలిస్తే అంతే మొత్తంలో నజరానా ప్రకటించాలని బోర్డు నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనిపై బీసీసీఐ వర్గాలు స్పందిస్తూ.. పురుషులు, మహిళా క్రికెటర్లకు బీసీసీఐ సమానంగా వేతనాలు చెల్లిస్తోంది. అందువల్ల భారత మహిళల జట్టు ప్రపంచ కప్ గెలిస్తే పురుషుల టీమ్ టీ20 ప్రపంచ కప్ సాధించినప్పుడు ఎంత మొత్తంలో నజరానా ప్రకటించారో ఇప్పుడు కూడా అంతే స్థాయిలో బొనాంజా ప్రకటించడం కోసం చర్చలు జరుగుతున్నాయి. కానీ, భారత్ వరల్డ్ కప్ గెలవక ముందే ప్రకటన చేయడం మంచిది కాదని తెలిపాయి.

## ప్రొఫెషనల్ టెన్నిస్‌కు బోపన్న గుడ్ బై



భారత టెన్నిస్ లెజెండ్ రోహన్ బోపన్న ప్రొఫెషనల్ టెన్నిస్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. భారత టెన్నిస్‌పై చెరగని ముద్ర వేసిన 45 ఏళ్ల బోపన్న రెండు దశాబ్దాలకుపైగా కెరీర్‌ను కొనసాగించాడు. అతని చివరి మ్యాచ్ పారిస్ మాస్టర్స్ 1000లో అలెగ్జాండర్ బుబ్లిక్‌తో కలిసి డబుల్స్ ఆడాడు. బోపన్న సుదీర్ఘకాలం భారత టెన్నిస్‌కు మూలస్తంభంగా నిలిచాడు. గాయాలు బాధించినా.. రెండు మోకాళ్లలోని గుజ్జు (కార్టిలేజ్) అరిగిపోయి ఇబ్బంది పడ్డా.. వరుసగా ఓటములు ఎదురైనా.. అతను ఆగిపోలేదు. 2019లో రోజుకు రెండు లేదా మూడు పెయిన్ కిల్లర్స్ మాత్రలు వేసుకుంటూ బోపన్న ఆట కొనసాగించాడు. ఆట పట్ల అతని అంకితభావానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుంది? ఈ సమస్య నుంచి బయటపడేందుకు బోపన్నకు యోగా ఉపయోగపడింది.

### 43 ఏళ్ల వయసులో

43 ఏళ్ల వయసులో ఆస్ట్రేలియన్ ఓపెన్- 2024 డబుల్స్‌లో విజేతగా నిలిచి సంచలనం సృష్టించాడు. దీంతో తొలిసారి గ్రాండ్ స్లామ్ టైటిల్ అందుకున్నాడు. అతిపెద్ద వయసులో గ్రాండ్ స్లామ్ టైటిల్ నెగ్గిన టెన్నిస్ ప్లేయర్‌గా, డబుల్స్ నంబర్ వన్ ర్యాంకర్ ఆటగాడిగా రోహన్ బోపన్న ఘనత సాధించాడు. రెండు సార్లు (2010, 2023) యుఎస్ ఓపెన్లోనే రన్నరప్‌గా నిలిచాడు. 2017 ఫ్రెంచ్ ఓపెన్లో గాబ్రియల్ దబ్రోస్కీ (కెనడా)తో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్ దక్కించుకున్నాడు. టూర్ స్థాయి డబుల్స్ టైటిళ్లు 26 నెగ్గాడు. ఏటీపీ మాస్టర్స్- 1000 టైటిళ్లు ఆరు గెలిచాడు. ఇతడి సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 2019లో అర్జున అవార్డు, 2024లో పద్మ శ్రీ పురస్కారంతో సత్కరించింది.

## ఆసుపత్రి నుంచి శ్రేయస్ డిశ్చార్జ్



ఆసీస్‌తో సిడ్నీ వేదికగా జరిగిన మూడో వన్డేలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. క్యాచ్ పట్టే క్రమంలో పక్కటెముకలు నేలను బలంగా తాకడంతో అతడి ప్లీహానికి గాయమైంది. అంతర్గత రక్తస్రావం కావడంతో సిడ్నీలోనే ఓ ఆసుపత్రిలో చికిత్స అందించారు. అయితే తాజాగా అయ్యర్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. ఈ మేరకు బీసీసీఐ అధికారికంగా వెల్లడించింది. శ్రేయస్ అయ్యర్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపింది. ఈ సందర్భంగా సిడ్నీ డాక్టర్లకు బీసీసీఐ ధన్యవాదాలు తెలిపింది. డాక్టర్ కౌరొష్ హగిగి, అతడి వైద్య బృందంతో పాటు భారత్‌కు చెందిన డాక్టర్ దిన్షా పార్దీవాలాకు ధన్యవాదాలు తెలిపింది. శ్రేయస్ అయ్యర్ త్వరగా కోలుకునేలా మెరుగైన చికిత్స అందించినందుకు కృతజ్ఞతలు చెప్పింది.

### మరికొద్ది రోజులు సిడ్నీలోనే..


ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినా మరికొన్నాళ్లు అయ్యర్ సిడ్నీలోనే ఉండనున్నట్లు బీసీసీఐ తెలిపింది. చికిత్స అనంతర వైద్య పరీక్షల కోసం అతడిని సిడ్నీలోనే ఉంచాలని వైద్యులు సూచించినట్లు వెల్లడించింది. విమాన ప్రయాణాలు చేయొచ్చని వైద్యులు చెప్పిన తర్వాతే స్వదేశానికి తిరిగి వస్తాడని తెలిపింది.

# కనగరాజ్ హీరోగా.. డీసీ



‘ఖైదీ’, ‘విక్రమ్’ తదితర చిత్రాలతో టాలీవుడ్‌లోనూ క్రేజ్ సొంతం చేసుకున్న దర్శకుడు లోకేశ్ కనగరాజ్. ప్రస్తుతం ఆయన ఓ సినిమాలో హీరోగా నటిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా టైటిల్ టీజర్ విడుదలైంది. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్న చిత్రానికి ‘డీసీ’ అనే పేరును ఖరారు చేశారు. హీరో– హీరోయిన్ల పాత్ర ఆధారంగా ఈ టైటిల్‌ని పెట్టినట్టు టీజర్ చూస్తే అర్థమవుతోంది. దేవదాస్‌గా లోకేశ్, చంద్రగా వామికాగబ్బీ కనిపించనున్నారు.

# అచ్చియమ్మగా జాన్వీకపూర్




రామ్‌చరణ్ హీరోగా జాన్వీకపూర్ హీరోయిన్‌గా దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం పెద్ది. మంచి హైప్‌వున్న సినిమానుంచి మేకర్స్ అతి త్వరలోనే ఫస్ట్ సింగిల్‌ని విడుదల చేయనుండగా.. ఇప్పుడు సర్‌ప్రైజ్ దానికంటే ముందే అందించారు. హీరోయిన్ జాన్వీకపూర్ లుక్, ఆమె రోల్‌ని రివీల్ చేసారు. చిత్రంలో అచ్చియమ్మ అనే రూటెడ్ మాస్ పాత్రలో జాన్వీ కనిపిస్తుందని ఆమెపై మంచి గ్లామరస్ పోస్టర్‌లతో రివీల్ చేసారు. అయితే ఓ స్టార్ హీరోయిన్‌ని ఇంత నాటుగా పరిచయం చేయడం అనేది పూర్తిగా బుచ్చిబాబు మాస్ అనే చెప్పాలి. ఇది డెఫినెట్‌గా మాస్ ఆడియెన్స్‌లో ఇంకా ఉత్తరాంధ్ర ఆడియెన్స్‌కి కనెక్ట్ అయిపోతుంది. ఇక సినిమాలో ఆమె రోల్ ఎలా ఉంటుందో చూడాలి మరి. ఇక ఈ సినిమాకి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. వృద్ధి సినిమాస్ సినిమాను నిర్మిస్తోంది.

# ఇయర్ ఎండ్‌లో ఉస్తాద్ ఫస్ట్‌సింగిల్



పవన్ కళ్యాణ్ హీరోగా శ్రీలీల, రాశిఖన్నా హీరోయిన్లుగా దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న మాస్ ఎంటర్టైనర్ ఉస్తాద్ భగత్‌సింగ్. మంచి హైప్‌ని సొంతం చేసుకున్న సినిమా దాదాపు పూర్తవుతుంది. అయితే సినిమాపై సాలిడ్ బజ్ ఆసక్తి రేకెత్తిస్తోంది. –ఈ ఏడాదిని ఉస్తాద్ భగత్ సింగ్ మ్యూజికల్ బ్లాస్ట్‌తో మేకర్స్ ముగించనున్నారన్నది టాక్. అంటే సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ అందించిన ఫస్ట్ సింగిల్‌ని డిసెంబర్ 31న మేకర్స్ విడుదల చేయాలని ఫిక్స్ చేశారట. సో ఏడాది ఎండింగ్‌కి మాత్రం ఉస్తాద్ భగత్ సింగ్ బీట్స్‌తో మోగిపోతుందని చెప్పాలి. ఇక దీనిపై అధికారిక సమాచారం బయటకు రావాల్సి ఉంది.

# సంతృప్తినిచ్చిన బైకర్




ఖాళీగా ఉండడం తనకు నచ్చదని ప్రముఖ నటుడు రాజశేఖర్ అన్నారు. వర్క్ లేకపోతే జైల్లో ఉన్నట్టే ఉంటుందని అభిప్రాయపడ్డారు. తాను కీలక పాత్ర పోషించిన ‘బైకర్’ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో మాట్లాడారు. “దర్శకుడు ఈ గ్లింప్స్‌ను నాకు ముందే చూపించి ఉంటే.. హీరో పాత్రనే అడిగేవాడిని. అంతా అయిపోయాక చూపించారు” అంటూ నవ్వులు పూయించారు. నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ.. “ఓ సినిమా షూటింగ్ కోసం ఫారిన్ వెళ్లాం. మా ఫొటోగ్రాఫర్ రాకపోవడంతో అక్కడ ఫొటోగ్రాఫర్‌న్ని తీసుకున్నాం. ఆయన ఫొటోలు తీస్తూ.. ‘ఎన్నేళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నారు? తర్వాత ఏం చేయబోతున్నారు? అని అడిగాడు. అప్పటికే నేను అంగీకరించిన కొన్ని ప్రాజెక్టుల గురించి చెప్పా. ‘మీరు చాలా లక్కీ’ అన్నాడు. ఎందుకని ప్రశ్నిస్తే.. మీ చేతి నిండా పని ఉంది అని సమాధానమిచ్చాడు. ఆ విషయాన్ని అప్పుడు నేను పెద్దగా పట్టించుకోలేదు. కానీ, తర్వాత అర్థమైంది. పని లేకపోతే నాకు జైల్లో ఉన్నట్టే ఉంటుంది. కరోనా టైంలో నాది నడవలేని పరిస్థితి. రెండు, మూడు నెలల్లో కోలుకున్నా. అయినా సరిపోదు కదా. వర్క్ కావాల్సిందే. హీరోగా దాదాపు వంద సినిమాలు చేశా. ఇకపై ఏ రోల్ వచ్చినా చేయాలని ఓరోజు ఫిక్స్ అయ్యా. ఆ క్రమంలోనే ఎంతోమంది దర్శకులు కథలు వినిపించారు. నాకు నచ్చకపోవడంతో వాటిని తిరస్కరించా. మంచి స్టోరీ రావట్లేదేంటన్న నిరుత్సాహంలో ఉన్నప్పుడు అభిలాష్ వచ్చారు. ఆయన చెప్పిన ‘బైకర్’ స్క్రిప్ట్ నచ్చింది. ఓ నటుడిగా రోజూ సెట్స్‌నుంచి సంతృప్తితో ఇంటికి వెళ్లేవాడిని” అని పేర్కొన్నారు.

**ఐబీఎస్‌తో బాధపడుతున్నా: రాజశేఖర్**

“నేను ఇరిటబుల్ బవల్ సిండ్రోమ్ (ఐబీఎస్)తో ఎప్పటినుంచో బాధపడుతున్నా. అందుకే ఈ ఈవెంట్‌లో స్పీచ్ ఇవ్వాలని అభిలాష్ చెప్పగానే ఇబ్బంది పడ్డా. వేడుకలో ఏదేదో మాట్లాడేస్తానేమో అనుకుంటూనే వచ్చా” అని సరదాగా అన్నారు. ఫస్ట్ ఇండియన్ మోటార్ రేసింగ్ మూవీ ‘బైకర్’ అని శర్వానంద్ అన్నారు. ఈ సినిమా చిత్రీకరణ ఛాలెంజ్ విసిరిందని, ఈ మూవీ తన కెరీర్ని మలుపు తిప్పుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. శర్వానంద్ హీరోగా దర్శకుడు అభిలాష్ రెడ్డి తెరకెక్కించిన స్పోర్ట్స్ డ్రామా మూవీ ఇది. బైక్ రైడర్ల గురించి చాటిచెప్పే సినిమాలో మాళవికా నాయర్ హీరోయిన్. ఈ సినిమా డిసెంబరు 6న విడుదల కానుంది.

# ఛాంపియన్ టీజర్.. అదిరిందిగా

సీనియర్ నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్ మేక హీరోగా టాలీవుడ్‌కి పరిచయమై మంచి సక్సెస్‌ని చూసిన సంగతి తెలిసిందే. ఇలా తన నెక్స్ట్ సినిమాగా దర్శకుడు ప్రదీప్ అద్వైతంతో చేస్తున్న భారీ బడ్జెట్ సినిమానే “ఛాంపియన్”. బడా నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్‌లాంటి సంస్థ నుంచి వస్తున్న సినిమా తాలూకా టీజర్‌ని ఇప్పుడు మేకర్స్ వదిలారు. టీజర్ ఇంప్రెసివ్‌గా ఉంది. రోషన్ మంచి స్పోర్ట్స్ జానర్ కమర్షియల్ సబ్జెక్టుతో వస్తున్నట్టు టీజర్‌ని చూస్తే అర్థమవుతుంది. వింటేజ్ బ్యాక్ డ్రాప్.. అప్పటికి తగ్గ సెటప్ అంతా చూస్తుంటే కొత్త వరల్డ్‌ని క్రియేట్ చేసారనిపిస్తుంది. రోషన్ కూడా నటన, తెలంగాణ యాసలో ఆకట్టుకున్నాడు. అలానే మిక్కీ జే మేయర్ స్కోర్ ఇందులో బాగుంది. ఓవరాల్‌గా మంచి ప్రామిసింగ్ టీజర్‌ని మేకర్స్ వదిలారు. ఇక ఫుల్ ఫ్లెడ్జ్ సినిమాలో ఏం ప్లాన్ చేశారో చూడాలి.



# ‘కల్కి’కి డీపీఐఎఫ్ఎస్ అవార్డు



‘దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (డీపీఐఎఫ్ఎస్)– 2025 అట్టహాసంగా జరిగింది. ముంబయి వేదికగా జరిగిన వేడుకలో ఉత్తమ నటుడిగా కార్తిక్ ఆర్యన్, ఉత్తమ నటిగా కృతిసనన్ అవార్డులు అందుకున్నారు. తెలుగు సినిమా ‘కల్కి 2898 ఏడీ’ ఫిల్మ్ ఆఫ్ ది ఇయర్, ‘స్త్రీ 2’ బెస్ట్ మూవీగా నిలిచాయి.

2024గానూ సినిమాలతోపాటు వెబ్‌సిరీస్‌లోనూ ప్రతిభ చాటిన వారికి పురస్కారాలు దక్కాయి. అవార్డులు దక్కిన వారిలో బెస్ట్ డైరెక్టర్: కబీర్ ఖాన్, ప్రొడ్యూసర్ ఆఫ్ ది ఇయర్: దినేశ్ విజన్, క్రిటిక్స్ ఛాయిస్ బెస్ట్ ఫిల్మ్: లాపతా లేడీస్, క్రిటిక్స్ బెస్ట్ యాక్టర్: విక్రాంత్ మస్సే, క్రిటిక్స్ బెస్ట్ యాక్ట్రెస్: నితాన్షీ గోయెల్, బెస్ట్ వెబ్‌సిరీస్: హీరామండి, బెస్ట్ యాక్టర్ (వెబ్‌సిరీస్): జితేంద్ర కుమార్, బెస్ట్ యాక్ట్రెస్ (వెబ్‌సిరీస్): హ్యూమా ఖురేషి, ఎక్స్‌లెన్స్ ఇన్ ఇండియన్ సినిమా: శిల్పాశెట్టి ఉన్నారు.



# సైన్స్ ఊహకందని శంబాల!

ఆది సాయికుమార్ కథానాయకుడిగా రానున్న చిత్రం ‘శంబాల’. మిస్టికల్ థ్రిల్లర్‌గా.. యుగంధర్ ముని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. అర్చన అయ్యర్, శ్వాసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ ముఖ్యపాత్రల్ని పోషించారు. డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. పరమశివుడికి, అసురుడికి మధ్య జరిగిన యుద్ధమే ఈ కథకు మూలమంటూ సాయికుమార్ వాయిస్‌తో ట్రైలర్ ప్రారంభమైంది. ఇది సైన్స్ ఊహకు అందనిది అనే డైలాగులు ఆసక్తి కలిగిస్తున్నాయి.